JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

అక్టోబరు 2024



# ఏమి కారణం?

శక్తిమంతుడు నీకొరకు
వైరాక్యముతోనుండగా
ఇష్టముతో పరుగెత్తుటకు...



# యేసు ఎందుకు ఆలస్యము చేయుచున్నారు?

మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి. (అపో.1:11).

"మరలా వచ్చును" అని దూతలు చెప్పగా, పరలోకమునకు వెళ్ళిన దేవుడు 2000 సంవత్సరములు అయినను ఎందుకు తిరిగి రాలేదు?

దేవుడు అందరు మనుష్యులను రక్షించుటకొరకే తనయొక్క రాకడను ఆలస్యము చేయుచున్నాడు. యేసయ్య యొక్క ప్రేమను అర్థం చేసుకొనకుండా, మనుష్యులైనటువంటి మనము ఇంకా కాలము ఉన్నది అని పలు కీడైన పాపములు చేయుచున్నాము. వీటన్నింటిని ఎరిగియుండి కూడ దేవుడు మనమీద ఉంచియున్న ప్రేమ నిమిత్తముగా మనమందరము మారుమనస్సుపొందుటకొరకు వేచియున్నారు. ఆత్మ నరకములో కష్టపడుట ఎంత వేదన అనేది యేసయ్యకు తెలుసును. అందుచేతనే యేసయ్య ఆలస్యము చేయుచున్నారు. ఇది తెలియకుండా మనము కృపను వ్యర్థము చేయుచున్నాము. అయినను దేవుడు మనమీద దయయుంచి ఆలస్యము చేయుచున్నారు.

ప్రియమైన యవ్వనస్థులారా! మన చుట్టూ ఉండే పరిస్థితులను చూచి యేసు ఎందుకు ఇంకా ఆలస్యము చేయుచున్నారు అని తలంచుచున్నారా? అందరు ప్రజలు రక్షించబడవలెను, దేవుని నామము మహిమపరచబడవలెను అని యేసు ఆలస్యము చేయుచున్నాడు. దేశము రక్షించబడునప్పుడు యేసు త్వరగా వచ్చును! ఆయన ఆలస్యము చేయ్యడు.

కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు. (2 పేతురు 3:9).





# ఇంకా ఆలస్యమా?



నాకు ప్రియమైన యవ్వనస్థులారా! యేసు నామములో మీకు శుభాకాంక్షలు. ఎల్లప్పుడు మీరు జయము పొందుకొనునట్లు చేసే దేవుని మనసారా స్తుతించుచున్నాను.

ఈ అంత్యకాల ఉజ్జీవములో యవ్వనస్థుల యొక్క పాత్ర ఎక్కువ అయినందువలన పలువురు తీవ్రముగా మీ యొక్క రాష్ట్రములలోను, జిల్లాలలోను పరిచర్య చేయుటను చూచి దేవాదిదేవుని స్తుతించుచున్నాను.


ఒక వైపు ఉజ్జీవము కొరకు పరుగెత్తుచున్నాము; మరోవైపు చేయవలసిన పలు పనులు ఆలస్యముగా చేయబడుచున్నదని దేవుని యొక్క వేదన. లేఖనములో యెరూషలేము దేవాలయమును నిర్మించుటకు దేవుడు పర్షియా రాజైనటువంటి కోరేషు ఆత్మను ప్రేరేపించినందువలన బబులోనునుంచి ఒక గుంపు లేచి వచ్చారు. యెరూషలేములో మొదట బలిపీఠమును నిర్మించి దేవునికి సర్వాంగ దహన బలులను చెల్లించుట ప్రారంభించారు. తరువాత ఆలయమునకు పునాదులు వేశారు. కాని వారికి వ్యతిరేకత కలిగినందువలన పనిని మధ్యలోనే ఆపివేశారు. ఒక రోజు రెండు రోజులుకాదు; 15 సంవత్సరములు వారు దేవాలయ పనిని వదిలివేశారు. తరువాత దానిని మరచి వారివారి స్వంత పనులను చేయుటకును తమకు ఇల్లు నిర్మించుటకును నిర్మించారు.

తరువాత హగ్గయి ప్రవక్త ద్వారా వాక్యము బయలుపరచబడి, దేవుడు జెరుబ్బాబేలు ఆత్మను, ప్రధాన యాజకుడైనటువంటి యెహోషువ ఆత్మను, ప్రజల ఆత్మలను ప్రేరేపించారు. వారు లేచి ఆలయమును నిర్మించి ముగించారు.

నేడు మిమ్మల్ని నమ్మి ఇచ్చిన బాధ్యతలను ఎంత దూరము చక్కగా చేశారు? ఎన్ని పనులను మధ్యలోనే ఆపివేశారు? మన యొక్క స్వంత పనులను ఎల్లప్పుడు ఆలస్యము లేకుండా, అన్నింటిని సరైన సమయములో చేయుచున్నాము. కాని దేవుని యొక్క పని అని వచ్చేటప్పుడు అన్ని సాకులు చెప్పుచున్నాము. మన యొక్క ఆలస్యముచేత దేవుని యొక్క రాజ్యము యొక్క కార్యము ఆలస్యముగా జరుగుచున్నది. పలు సందర్భములలో ఆపివేయబడుచున్నది. దేవుడు మిమ్మల్ని జెరుబ్బాబేలు వలే నాయకునిలాగ ఎన్నుకొనియున్నారు. తీవ్రముగా చేస్తారు అని నమ్మి బాధ్యతను అప్పగించినట్లయితే, ఆలస్యముగా చేసేటప్పుడు అది దేవుని ప్రణాళికను ప్రభావితము చేయును కదా!

కాబట్టి ఆలస్యము చేయక;
తీవ్రత్తను వేగమును మీరు చూపించేటప్పుడు,

దేవుని యొక్క హృదయము
సంతోషించును.



కాబట్టి
సొమ్మసిల్లి పోకుండ
నీవు ముందుకువెళ్లు!

ఆటంకము ఏది వచ్చినను
దాటుకొని వెళ్లు!

**దేవుడు మీతో కూడ ఉండి మీ యొక్క హస్తములన**
**హృదయముని స్థిరపరచునుగాక!!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్

# గుడిసె నుంచి గోపురం...



తమిళనాడులో దక్షిణ ప్రాంతమైన కన్యాకుమారి జిల్లాలో మిక్కిలి పేద కుటుంబములో, అతుక్కొనిన నాలుకతో జన్మించి, 10 సంవత్సరముల వరకు నత్తినత్తిగా మాట్లాడిన సహో.లియో ఎడ్మండ్ గారు, ఎలా నేడు physician assistantగా ఉండి క్యాన్సరు ద్వారా ప్రభావితము చెందిన ప్రజలకు వైద్యము చేయు వైద్యుడు ఆయెను అని ఆయన వద్దనే అడిగి తెలుసుకుందాం రండి.










## మీ కుటుంబమును గూర్చి చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?



నేను కన్యాకుమారి జిల్లా తక్కలైలో ఒక సాధారణ కుటుంబములో జన్మించాను. నా తండ్రిగారు తాపీమేస్త్రీ పనిని చేయుచున్నారు. నాకు ఒక అక్కగారు ఉన్నారు. నా తల్లిగారు ఇంటినుంచి మమ్మల్ని చూసుకుంటున్నారు. మేము నివసించిన ఇల్లు ఒక పెంకుటిల్లుగా ఉండినందువలన, వర్షాకాలములో వర్షపు నీరు ఇంటిలో కారును. కారు చోట్లెల్ల పాత్రలను ఉంచేవారు. ఇదే మా కుటుంబ పరిస్థితి. మా యొక్క కుటుంబము ఆర్థికంగా మిక్కిలి వెనుకబడిన స్థితిలోనుండెను. నేను పాఠశాల చదివిన రోజులలో ఉదయము నీరు మాత్రము త్రాగి వెళ్ళే వాడిని. మధ్యాహ్నము భోజనము కేవలము అన్నము మాత్రమే దానికి ఒక రూపాయి ఊరగాయ తీసుకొని వెళ్లేవాడిని. అది మాత్రమే నా పాఠశాల ప్రాయములో మధ్యాహ్న భోజనముగా నుండెను. దీనిని చూసి నా స్నేహితులంతా నన్ను ఎగతాళి చేసేవారు.

అంతేగాక, పుట్టుకతోనే నా నాలుక లోపలే అతుక్కొని యుండినందువలన నేను సక్రమముగా మాట్లాడుటకు కుదరదు. నత్తినత్తిగానే మాట్లాడేవాడిని. నన్ను అందరు ఎగతాళి చేసేవారు. “వీడు జీవితమంతా ఇలాగే మాట్లాడుతాడు.” అని చెప్పేవారు.

ఇటువంటి పరిస్థితిలో ఒక రోజు మా అమ్మగారు ప్రార్థన బృందముతో ప్రార్థించుటకు వెళ్లినప్పుడు, యెషయా 32:4వ వాక్యములో 'నత్తివారి నాలుక స్పష్టముగా మాటలాడును' అనే వాక్యమును బట్టి ప్రభువు మాట్లాడారు. ఆ వాక్యము ద్వారా మా అమ్మగారు ప్రతిరోజు ప్రార్థించుటకు ప్రారంభించారు. కొంచెం కొంచెముగా నేను పదవతరగతి చదివేటప్పుడు స్పష్టముగా మాట్లాడుటకు ప్రారంభించాను. యేసయ్యే నాకు దయచూపి దానినుంచి అద్భుత స్వస్థతను అనుగ్రహించారు. నేను ఏడవ తరగతి చదువుచున్నప్పుడు ఒక దైవజనుడు నీవు ఒక హోమియో పతివైద్యునివవుతావు' అని చెప్పారు. ఆ మాట నాలో లోతుగా నాటుకొనినది. 10 తరగతి బాగ ప్రయాసపడి చదివి ముగించి, 12వ తరగతి సైన్సు మెథడాలజి చదివాను. కాని +2 చదివేటప్పుడు చక్కగా చదవుటకు కుదరనందువలన chemistry పాఠములో ఓటమి చెందాను.

**Chemistry సబ్జెక్టులో ఓటమి చెందిన మీరు చదువును కొనసాగించారా? మీ యొక్క మానసిక పరిస్థితి ఎలా ఉండినది?**

ఒక సబ్జెక్టు ఓటమి చెందిన వెంటనే మిక్కిలి ఏమార్పుగా ఉండినది. ఇక మీదట నేను హోమియోపతి వైద్యునిగా అగుటకు కుదరదు, అది నా యొక్క కలగానే మిగిలిపోవును. ఇక నేను చదువలేను, అనే చింతతో ఇంటికి వచ్చినప్పుడు, నా తండ్రిగారు నాకు 2 options ఇచ్చారు. ఒకటి, 'నాలాగే తాపీమేస్త్రీగ వచ్చేయ్, లేదా పక్కనే ఉండే పెట్రోల్ బంకులో ఉద్యోగమునకు చేరు అని చెప్పారు. ఇది నాకు మిక్కిలి కష్టముగా ఉండినది. నా యొక్క స్నేహితులు ఆర్ట్స్ కాలేజి చదువుదాము అని ఒక సలహాను ఇచ్చారు. ఆర్ట్స్ కాలేజికి వెళ్లి ఏదో ఒక డిగ్రీ ముగించుదాము అని చెప్పిన సలహా నాకు మిక్కిలి మంచిది అనిపించినది.

**సరే బ్రదర్, 12వ తరగతి ఓటమి చెందాను అని చెప్పారు... తరువాత మీ యొక్క అడుగు ఎలా ఉండినది?**

> పుట్టుకతోనే నా నాలుక లోపల అతుకబడియుండినందువలన నేను సక్రమముగా మాట్లాడుటకు కుదరదు

ఆ కాలములో Youth Fellowship మరియు ప్రార్థనలో కలుసుకొనుటకు




ప్రారంభించాను. అప్పుడు అక్కడున్న ఒక సహోదరుడు నా కొరకు ప్రత్యేకముగా ఒక Tutor ని నియమించి చదువుటకు ఏర్పాటు చేశారు. Tutor నాకు ఆ పాఠమును మిక్కిలి సులభముగాను కథ రూపముగాను నేను అర్థము చేసుకొనువిధముగను నాకు మిక్కిలి సులభముగాను నేర్పించారు. ఆ రోజులలో మెడికల్ సీటు దొరుకుటకు ఎంత percentage కావలెనో, అదే percentage మార్కు యేసయ్య నాకు ఇచ్చారు. అయినను సీటు దొరుకునా అని ఒక ప్రశ్న నాలో ఉండినది. విశ్వాసముతో అప్లికేషను తీసుకొని నింపి ఇచ్చాను. నాకు seat దొరికి చదువును కొనసాగించుటకు ప్రారంభించాను. హోమియో పతి వైద్యము మొదటి సంవత్సరము ముగిసేనాటికి ఆ సంవత్సరము కొరకైన fees చెల్లించలేని పరిస్థితి ప్రతిరోజు నా పేరును చెప్పి fees చెల్లించమన్నప్పుడు నాకు మిక్కిలి అవమానకరముగా ఉండును. నాతో చదివే స్నేహితులు నన్ను చులకనగా చూచుటకు ప్రారంభించారు. నాకు Education లోన్ లభించును అని చెప్పారు. కాని నాకు దానిని Personal లోన్ గా మార్చి ఇచ్చారు. Personal లోన్ అంటేనే వడ్డి శాతం ఎక్కువగా ఉండును. ఆ అప్పును తీర్చుటకు వడ్డీకి పైన వడ్డి తీసి నా యొక్క చదువు మీద శ్రద్ధ చూపించలేకుండా మిక్కిలి కష్టపడ్డాను. ఇందువలన కళాశాలలో చదువును కొనసాగించుటకు కాకుండా



చదువును ఆపివేయవలసిన పరిస్థితి ఏర్పడినది. ఇందువలన మిక్కిలి మానసిక ఒత్తిడికి గురయ్యాను.

**సరే మిక్కిలి కష్టమైన ఆ పరిస్థితిని ఎలా అధిగమించారు?**

అప్పుడు ఒక హోటళులో, Cashier గా మనిషి కావాలనని తెలుసుకొని సంతోషముగా ఉద్యోగమునకు వెళ్ళాను. కారణం అక్కడ మూడు పూటల మంచి భోజనము దొరుకును. ఆ రోజులలో నాకు భోజనము పెద్ద విషయముగా ఉండినది. ఎటువంటి అవమానములను లెక్కచేయకుండా, ఆ హోటళులో ఉద్యోగమునకు చేరాను. అదే నా జీవితములో మలుపుత్రిప్పేదిగా ఉండినది. ఆ హోటళులో పది రోజులు మాత్రమే పని చేశాను. నేను ఉద్యోగము చేసిన హోటళులో నేను చదివిన కళాశాలలో ఉద్యోగము చేసిన అనేకులు భోజనము చేయుటకు వచ్చేవారు. అప్పుడు ఒకరు నా గురించి విచారించి నా యొక్క దీన స్థితిని తెలుసుకొని నాకొరకు కళాశాల managementలో మాట్లాడారు. వెంటనే కళాశాల నుంచి నన్ను పిలిచి చదువును కొనసాగించుటకు ఆశపడుచున్నావా? అని అడిగారు. 'నేను చదువుటకు మిక్కిలి శ్రద్ధగా ఉన్నాను' అని చెప్పినవెంటనే అన్ని పరీక్షలను వ్రాయనిచ్చారు. ఆ పరీక్షలో నేను First క్లాసు సాధించాను. వరుసగా మూడు సంవత్సరములు చదువుటకు fees కట్టుటకు ఏమి చేసేది అని ఆలోచించినప్పుడు, దేవుడు అద్భుతముగా bankలో పాత మేనేజరును మార్చి క్రొత్త మేనేజరును తీసుకొని వచ్చి నాకు Education లోన్ దొరుకుటకు సహాయము చేశారు.



**Praise God! పలు ఆటంకములను దాటి కళాశాల చదువును ముగించిన మీరు ప్రస్తుతము ఎక్కడ పని చేయుచున్నారు?**

> "నేను ఏమి చేసినను ఓటమిగానే ఉన్నది"

నా యొక్క స్నేహితుడు ఒక పెద్ద కళాశాలలో క్యాన్సర్ departmentలో ఉద్యోగము చేశారు. ఒక రోజు నేను అతనిని చూచుటకు వెళ్లినప్పుడు, 'క్యాన్సర్ ద్వారా బాధించబడినవారిని చూచినవెంటనే ఏదో ఒకటి చేయవలెను' అనే భారము నాలో కలిగినది. కాబట్టి స్నేహితుని వద్ద అడిగాను. అక్కడే vacancy ఉన్నట్లు చెప్పారు. నేను కూడా దానికొరకు ప్రయత్నించాను. కాని అప్పుడు నాకు ఆ ఉద్యోగము దొరకలేదు. "నేను ఏమి చేసినను ఓటమిగానే ఉన్నది" అని మిక్కిలి సొమ్మసిల్లి పోయాను. ఆ పరిస్థితిలో ఒక పెద్ద యవ్వనస్థుల కూడికలో కలుసుకొన్నప్పుడు, నేను ప్రార్థించుటకే కాలేదు. నాకే తెలియకుండా మిక్కిలి ఏడ్చాను. ఏడుస్తూనే ఇంటికి వచ్చాను. మరుసటి రోజు అదే ఆసుపత్రినుంచి నేను ప్రయత్నించిన క్యాన్సర్ departmentలో vacancy ఉన్నది వచ్చి join అవ్వండి అని చెప్పారు. ఆ నాటి నుంచి నేటి వరకు ఆ ప్రసిద్ధిగాంచిన ఆసుపత్రిలో 10 సంవత్సరములుగా క్యాన్సర్ departmentలో physical Assistantగా క్యాన్సర్ ద్వారా ప్రభావితమైన పిల్లలకు పనిచేయుచున్నాను.

**అద్భుతము... మీరు కోరుకొనినట్లుగానే దేవుడు వైద్యము చదివించి, మంచి ఉద్యోగములోను కూర్చొనబెట్టి, నేడు హెచ్చించియుంచారు. మిమ్మల్ని హెచ్చించిన దేవుని కొరకు ఏమి చేయుచున్నారు?**

నేను నా స్వంత ఊరికి వచ్చేటప్పుడంతా యేసు విడిపించుచున్నాడు పరిచర్యతో కలిసి గ్రామ పరిచర్య చేయుటతో యేసు ప్రేమను పంచుచున్నాను. అంతేగాక నా ఉద్యోగ సమయము తప్ప ఇతర సమయములలో సువార్తను ప్రకటించుచున్నాడు. దానితో పాటు క్యాన్సర్ ప్రభావితమైన పిల్లలు మరియు పెద్దల వద్ద మిక్కిలి ప్రేమతో మాట్లాడి యేసు ప్రేమను తెలియజేయునప్పుడు వారు మిక్కిలి సంతోష పడుచున్నారు. దానిని చూసేటప్పుడు నాకు చాలా సంతోషముగా ఉన్నది.

## మీరు చిన్న వయస్సులో కొన్ని ఆశీర్వాదములు లేదు అని బాధపడియుండవచ్చును... ఆ ఆశీర్వాదములను దేవుడు అనుగ్రహించారా? దేవుడు అనుగ్రహించిన ఆశీర్వాదములలో కొన్నింటిని మిరు చెప్పగలరా?

నేను చిన్నప్పుడు నివసించిన ఇల్లు చాలా చిన్నది. వర్షపు రోజులలో మిక్కిలి కష్టపడే వాడిని కాని. యేసు ఇప్పుడు మాకు టైల్స్ వేసిన ఇంటిని ఇచ్చారు. కరోనా రోజులలో అనేక స్థలములకు నడుచుకొని వెళ్లి నేను వైద్యము చేసి వచ్చాను. అప్పుడు Second handలో ఏదో ఒక బండి కొందామా అని తలంచినప్పుడు. యేసు నాకు ఒక క్రొత్త కారు ఇచ్చి ఆశీర్వదించారు. విదేశాలకు వెళ్లవలెనన్నటువంటి కోరిక నాకు చిన్ననాటినుంచే ఉండినది. కాని 'మనము వెళ్ళుటకు అవుతుందా' అనే ప్రశ్న ఉండేది. కాని దేవుడు జపాను దేశములో జరిగిన Medical Conferenceలో కలుసుకొనుటకు కృపచేశారు.

## యవ్వనస్థులకు మీరు ఏమి చెప్పదలచుకున్నారు?

నేను Fail అయ్యాను, నా future ముగిసిపోయినది, ఇక అంతే, జయించుటకు కుదరదు. ఆత్మ హత్య చేసుకుందాము అని తలంచినట్లయితే ఎప్పటికి జయించలేరు. నేను ఎదుర్కొనే failure మాత్రమే మన యొక్క futureను నిర్ణయించదు. మన కలల బాటలో అనేక పోరాటములు వచ్చును. దానిని మనము ధైర్యము ఎదుర్కొని ముందుకు వెళ్లవలెనంటే, యేసయ్యను ముందుంచి, మన యొక్క అన్ని భయములను తొలగించి, మనలను అప్పగించుకొనునప్పుడు, యేసు మనతో ఉండి మన అన్నింటిలోను ఆశీర్వదించును.



ప్రియమైన యవ్వనస్థులారా! దీన కుటుంబములో జన్మించి నత్తినత్తిగా మాట్లాడిన సహోదరుడు లియో గారికి దేవుడు అద్భుతము చేసి నేడు ఒక పెద్ద వైద్యునిగా మార్చగలిగినట్లయితే, మీరు కూడ ఏదో ఒక లోపముతో ఆర్థికముగా వెనుకబడిన స్థితిలో నేను చదువుటకు కాలేదే అని సొమ్మసిల్లిపోయి యున్నారా?

**Dr. లియోతో ఉండిన దేవుడు మీతో కూడ ఉండి మీ యొక్క కలను నెరవేర్చును!**






# బాలల దినోత్సవం

## పిల్లలకు నేర్పించవలసిన భద్రత విషయములు

- ముందువెనుక తెలియని, పరిచయము లేని వారి వద్ద చాక్లెట్, బిస్కట్, తినుబండములు, బొమ్మ అని కోరికను ప్రేరేపించే వస్తువులు ఇచ్చినను సరే, దానిని తీసుకొనకూడదు అని చెప్పవలెను.
- నిప్పు ప్రభావమును గురించి నేర్పించి, దీపము వద్ద వెళ్ళకూడదు అని, నిప్పులో చేతులుంచకూడదు అని చెప్పి నేర్పించవలెను.
- పరిచయము లేని ఇంటివారు, బంధువులు పిల్లల యొక్క ఇంటిలో తాకకూడని చోట ముట్టి ఆట్లాడుచున్నారు అంటే దానిని పెద్దవారివద్ద చెప్పాలి అని నేర్పించాలి.
- అతి చిన్న బిడ్డయైనను తండ్రి, అమ్మగారి పేరు, ఇల్లు ఉండే ప్రాంతము, సంప్రదించవలసిన నెంబరు వంటివాటిని తెలుసుకొనియుండుట మిక్కిలి ఆవశ్యకము.
- మన ఇంటి ముందు భాగమే అయ్యినను, తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండుటే భద్రత అని నేర్పించవలెను.



Heart Beat


# నా కొరకు వస్తావా?



నేను కళాశాల చదివి ముగించి ఉద్యోగము కొరకు ప్రయత్నిస్తున్నాను. నేను విదేశాలకు వెళ్లి ఉద్యోగము చేసి, నా కుటుంబమునకు సపోర్టు చేయవలెనన్నదే నా యొక్క Goalగా ఉన్నది. కాని నేను ఒక యవ్వనస్థుల కూడికకు వెళ్ళినప్పుడు ఒక గుర్తును చెప్పి నిన్ను సేవకు దేవుడు ఎన్నుకొనియున్నాడు అని ఒక సేవకుడు చెప్పారు. దేవుడు నన్ను సేవకు పిలుచుచున్నాడు అని తెలియుచున్నది, కాని ఆ ఆహ్వానమును నేను ఎలా confirm చేసుకొనేది? ఆహ్వానము లేకుండా సేవకు వెళ్లినట్లయితే అది కఠిణమైన మార్గముగా ఉండును అనేదానిని నేను నా కన్నుళ్ళార చూసాను. దేవుడు నన్ను సేవకు పిలుచుచున్నాడు అన్నదానిని ఎలా నిర్ధారించుకొనడం?

– జాన్, కేరళా.

ప్రియమైన సహోదరుడు జాన్, మీ యొక్క ఉత్తరములో దేవుని యొక్క జవాబును, ఆయన యొక్క నడిపింపుదలను వెదకే హృదయముగాను చూడగలుగుచున్నాను. జాన్, ఒక వైపు మీరు విదేశాలకు వెళ్లి ఉద్యోగము చేయవలెను అనే కోరిక ఉంది. మరో వైపు దేవుడు మిమ్మల్ని ఆయన యొక్క సేవకు పిలుచుటకు గ్రహించగలుగుచున్నాను. జాన్, మొదటగా దేవునికి పరిచర్య చేయుట ఒక గొప్ప కార్యము. ప్రపంచములో గల ఎటువంటి ఒక బాధ్యతయైన పదవికూడ, గౌరవమైన ఉద్యోగమును, దేవుని యొక్క సేవకు సమానం కాదు. ఇంకా 'అహరోను వలె ఎన్నుకొనబడనట్లయితే ఈ గొప్పదైన సేవను నెరవేర్చలేము' అని లేఖనము చెప్పుచున్నది.



దేవుడు ఒక వ్యక్తిని ఆయన యొక్క గొప్ప పరిచర్యకు ఆహ్వానించేటప్పుడు, ఆ వ్యక్తివద్ద స్పష్టముగా ఆహ్వానమును దృఢపరచును. కాబట్టి మొదటగా మీరు మనస్సులో ఉంచుకొనవలసిన విషయము ఏమనగా, దేవుని యొక్క ఆహ్వానమునకు లోబడవలెను; "నన్ను ఆహ్వానించువాడు నన్ను నడిపించును" అని విశ్వసించవలెను. పలువురు చెప్పెదరు, ప్రభువు నాతో మాట్లాడారు వెంటనే ఉద్యోగమును వదిలివేసి ఆయన యొక్క పనిని చేస్తాను అని. కాని అవిశ్వాసము నిమిత్తము ఆ ఆహ్వానమును త్రోసిపుచ్చెదరు. దేవుడు ఆయన యొక్క చిత్తమును లేఖన వాక్యము ద్వార మాట్లాడును, సేవకుల ద్వారా కూడ మాట్లాడవచ్చును, పరిస్థితుల ద్వారా మాట్లాడవచ్చును, లేదా ఆయన యొక్క శబ్దమును నేరుగాను వినవచ్చును. ఇలా పలు విధములుగా ఆయన యొక్క చిత్తమును బయలుపరచును. ప్రభువు మాట్లాడినట్లయితే మీ యొక్క హృదయములో ఒక పెద్ద సమాధానము కలుగును.

పలు సందర్భాలలో ఒక పెద్ద పోరాటము వచ్చునట్లయితే అది Faithకి Fearకి మధ్యలోనే. నేను పరిచర్యకు వెళ్లినట్లయితే ఎవరు నా యొక్క కుటుంబమును చూసుకుంటారు, నా తల్లిదండ్రులను కాపాడుట నా యొక్క బాధ్యత కదా పలువురు యవ్వనస్థులు చెప్పెదరు. కాని మనస్సులోతులో అవిశ్వాసము లోతుగా గూడుకట్టుకొనియుండుట వల్లనే వారు ఎటువంటి నిర్ణయమును స్పష్టముగా తీసుకొనలేకున్నారు. 'మనమే అన్నింటిని కాపాడుచున్నాము' అనే తలంపు కలుగుచున్నది. దేవుని యొక్క కృప లేనట్లయితే మనము ఏమియు చేయుటకు సాధ్యపడదు.

జాన్ దేవుని యొద్ద ఒక ఆనవాలును అడుగుట తప్పు కాదు, కాని ఆనవాలు చూపిస్తేనే నమ్ముతాను అని చెప్పడం తప్పు. గిద్యోను దేవుని వద్ద ఒక ఆనవాలును అడిగాడు, దేవుడు కూడ అతని యొక్క ఆహ్వానమును ధృఢపరచుటకు అతడు కోరుకొన్నట్లే చేసెను. దేవునిని ఎక్కువగా ప్రేమించేవారును, ఆయన యొక్క చిత్తమును చేయుటకు కోరిక ఉన్నవారే ఆయన యొక్క ఉన్నత ఆహ్వానమునకు లోబడి దేవుని కొరకు



లేచి పనిచేసెదరు. గడచిన కొద్ది సంవత్సరములుగా దేవుని యొక్క ఉన్నతమైన ఆహ్వానమునకు లోబడి అప్పగించుకునే యవ్వనస్థుల సమూహము తగ్గుతూనేయున్నది. కారణం, యవ్వనస్థుల యొక్క ఎదురుచూపు యేసు నాకు ఏమి ఇచ్చును అనే తలంపుగానే ఉన్నది. కాని "నన్ను సృజించి, తన ప్రాణమును ఇచ్చి నాకు రక్షణనుగ్రహించిన యేసయ్యకు నేను ఏమి చేయవలెను ఆయనకు నేను ఏమి ఇవ్వవచ్చును" అనే తలంపు తగ్గుతూనే ఉన్నది.

జాన్, మీరు మీ యొక్క ప్రార్థన సమయములో యేసయ్య అప్పగించుకొన్నుచున్నాను, నేను ఏమి చేయుటకు మీరు ఇష్టపడుచున్నారు అనే అడిగినట్లయితే ఖచ్చితముగా చెప్పును. ఆ శ్రేష్ఠమైన ఆహ్వానమునకు మీ వంటి యవ్వనస్థులు లేచినట్లయితేనే దేశము దేవుని ఎరుగును. విలియం కేరీ, డేవిడ్ లివింగ్స్టన్, స్వాట్స్, రేనియస్, కాల్డువేల్ వంటి మిషనరీలు దేవుని యొక్క ఆహ్వానమును అర్థం చేసుకొన్నందువల్లనే, తమ స్వంత దేశమును, ప్రజలను, జాతిని గొప్ప పదవిని, వస్తువులను తమ గొప్పతనములను వదిలివేసి దేవునికి లోబడి ఇండియాకు వచ్చి యేసయ్య యొక్క ప్రేమను ప్రకటించారు.

**Now it's our turn John, to arise and share the Good News to the people of India.**

దేవుని కొరకు ధైర్యముగా పనిచెయ్యండి! దేవుని యొక్క హస్తము మీతో కూడ ఉండునుగాక!




# దానియేలు ప్రార్థన



**ప్రియమైన యవ్వన బిడ్డలకు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నామములో నా యొక్క ప్రియమైన శుభములు! గడచిన నెల సంపుటిలో దానియేలును గురించి పలు విషయములను మనము ధ్యానించాము. దానియేలు మూడు వేళల ప్రార్థించినందువలన, తనను మురికి చేసుకొనకుండా చూసుకొనుటయు, ఆయన యొక్క విశ్వాస ప్రార్థనను గురించి, దానియేలుకు ప్రార్థించే స్నేహితులు ఉండినందువలన, శోధన కాలములో సులభముగా జయము పొందుకొనుటయు గడచిన సంపుటిలో చూశాము. ఇంకా ఈ సంపుటిలో దానియేలు ప్రార్థన ద్వారా కలిగిన పలితములను గురించి చూద్దాము.**

దానియేలు ఆ శాసనములో సంతకము చేయబడినది ఎరిగియుండికూడ, తన ఇంట్లో, తన పై గదిలో యెరూషలేముకు తట్టునకు కిటికీలు తెరువబడియుండగా, అక్కడ తాను ముందు చేసినట్లుగానే ప్రతిరోజు ముమ్మారు తన దేవునికి ముందుగా మోకరిల్లి, ప్రార్థన చేసి స్తుతించుచువచ్చెను. (దానియేలు 6:10).



'దానియేలు ప్రతిరోజు ముమ్మారు మోకరిల్లి ప్రార్థించెను' అని లేఖనము స్పష్టముగా చెప్పుచున్నది. దానియేలు మోకరిల్లి, ప్రార్థన చేసి, స్తోత్రము చెల్లించుచున్నారు. ఆయన వద్ద ప్రార్థన స్తోత్రము ఉండినది. ఆయన ప్రార్థించి ముగించిన వెంటనే, ప్రభువా, 'నా ప్రార్థనను వినినందుకు, మీకు స్తోత్రము. నేను ప్రార్థించినట్లు ఈ దేశములో కార్యము జరుగబోవుచున్నందుకు మీకు స్తోత్రము' అని చెప్పి ప్రభువు స్తుతించి స్తోత్రము చెల్లించి ప్రార్థించారు.

ఈ విధముగా దానియేలు ప్రార్థన సరైన పద్ధతిలో ఉండినది. అదేవిధముగా మన యొక్క ప్రార్థనలోను స్తోత్రము, విన్నపము కలిసియుండవలెను. మీ యొక్క విశ్వాసమును స్తోత్రము ద్వారా తెలియజేయవలెను. మనము కూడ దానియేలు వలె మోకాళ్లులో నిలబడి ప్రార్థించవలెను. మన యొక్క మోకాళ్ళులో కాయలు

కాయవలెను. దానియేలు ఆ విధముగా చేసినందువలన, ఆయన యొక్క ప్రార్థన శక్తివంతముగా ఉండినది.

దానియేలుకు వ్యతిరేకముగా ఆ దేశముయొక్క అధికారులు లేచి, "అన్యదేశమునుంచి వచ్చిన ఇతడు మన యొక్క దేశములో ప్రథమమైన స్థానములో హెచ్చించబడియున్నాడు, ఇతనిని అణగద్రొక్కవలెను" అని తలంచారు. దానియేలు మీద ఎటువంటి నిందను కనిపెట్టవలెను అని ఆయన యొక్క జీవితమును మిక్కిలి శ్రద్ధతో చూచారు. కాని ఒక్క లోపమును కూడ వారు కనిపెట్టలేకపోయారు. కారణం, దానియేలు తనకు రాజు ఇచ్చిన బాధ్యతలో, ఉద్యోగములో నిజాయితిపరునిగా ఉన్నారు.



నేడు అనేక క్రైస్తవులు తమకు ఇవ్వబడియున్న ఉద్యోగ సమయములో నిజాయితిగా శ్రమించకుండా, నిర్లక్ష్యముతో ఉండి, ఎంతమాత్రము ఆత్మలో నింపబడి అన్యభాషలతో మాట్లాడినను, వారియొక్క ప్రార్థనను సాతాను లెక్కచేయడు. నిజాయితీగాలేనివారి ప్రార్థనలో ఎటువంటి శక్తి ఉండదు. మీ యొక్క ప్రార్థనలో అందమైన, అలంకారమైన మాటలు ఉండవచ్చును, మీ యొక్క ప్రార్థనలోని మాటలలో ధ్వనించిన శబ్దము ఉండవచ్చును, కాని, సాతాను దానినంతా చూసి భయపడడు! బదులుగా, నిజాయితీగా, నీతిగ జీవించేవారియొక్క ప్రార్థనకే సాతాను భయపడును.

దానియేలుతో కూడ అనేక యూదులు బబులోను దేశమునకు బానిసలుగా తీసికొనిపోబడ్డారు. వారు అందరు ఖచ్చితముగా ప్రార్థించియుండెదరు. యూదులు అందరికినీ ప్రార్థించే అలవాటు ఉండియుండవచ్చును. వారు అందరియొక్క ప్రార్థనను సాతాను వణికింపజేయలేదు. కాని దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగో అనే వారియొక్క సాక్ష్యము కలిగిన జీవితము చరిత్రనే మార్చివేసినది.

**దానియేలుకు వ్యతిరేకముగా అపవాధియైనవాడు, ఈ శాసనమును తీసుకొనువచ్చుటకు కారణం ఏమి?**

దానియేలు యొక్క ప్రార్థన నిమిత్తముగా, సాతాను ద్వారా బబులోనులో పనిచేయుటకు కుదరలేదు. దానియేలు యొక్క ప్రార్థన, సాతానును వణికింపజేసింది. సాతాను యొక్క పాలనకు ఆ ప్రార్థన ఒక ముగింపును తీసుకొని వచ్చినది. అంతవరకు బబులోనులో పాలించుచుండిన సాతాను ద్వారా, ఇప్పుడు అక్కడ క్రియచేయుటకు కాలేదు. దానియేలు ప్రతిరోజు రాజు కొరకు ప్రార్థించినట్లయితే, రాజుగారి మీద సాతాను పాలించుటకు కాలేదు. దానియేలు యొక్క ప్రార్థనను ఆటంకపరచుటకొరకే సాతాను ఆ చట్టమును తీసుకొని వచ్చెను. అదికూడ కేవలం 30 రోజులు మాత్రమే.

దానియేలు తన ప్రార్థనకు వ్యతిరేకముగా సాతాను లేచియున్నాడు అని తెలిసికూడ, భయపడి పరిగెత్తకుండా, తన ప్రార్థనను ఆపివేయకుండా, అలవాటు చొప్పున 3 సార్లు ధైర్యముగా ప్రార్థించెను. ఆ ప్రార్థన ద్వారా సాతాను ఆ సరిహద్దులో క్రియచేయుటకు కాకుండా పోయినది. ప్రభువుకు మాత్రమే భయపడి, ఆయన సన్నిధిలో నిలబడి ప్రార్థించే ప్రార్థన వీరులు, ఎన్నటెన్నటికి, దేనికి, ఎవ్వరికి భయపడరు.

**ప్రియమైన యవ్వనస్థులారా! ఈ ఉజ్జీవ రోజులలో జీవించుచుండిన మీరే దేవుని ద్వారా ఎంపిక చేయబడిన దానియేలులు. మీ యొక్క ప్రార్థన సాతాను యొక్క రాజ్యమును బాధించవలెను. వాని యొక్క పునాదులు కదిలించి, అతని యొక్క కోటలో పగుళ్ళు కలిగించవలెను. ఆకాశమండలములో తిరుగులాడుచున్న ఆత్మలకు మధ్యలో సంఘర్షణను, తారుమారులను సృజించి అవి వణికి తిక్కముక్కగా మారే స్థాయికి మీరు ప్రార్థించవలెను. దానియేలు వలె మీరు చేయు ధైర్యమైన ప్రార్థనే, మన దేశములో ఉజ్జీవమును తీవ్రముగా వ్యాపింపజేయును. మీ యొక్క ప్రార్థనను దాటుకొని ఏమియు జరుగనివ్వకూడదు. అటువంటి వైరాగ్యముతో ప్రార్థించుటకు అప్పగించుకొనండి. ప్రభువు మీ ద్వారా దేశములను కదిలించును!**



# ఆలస్యం ఎందుకు?





మన జీవితములో కలిగే కొన్ని ఆలస్యములు సంతోషముగాను, కొన్ని ఆలస్యములు మన హృదయమునకు చేదుగాను వేదనకరముగాను ఉంటున్నది. తన యొక్క గోధుమరంగు (Brown) కన్నులు నీలపు రంగు కన్నులుగా మారవలెనని ఎమి కార్మైకెల్ పలు సంవత్సరములు ప్రార్థించి కూడ అందుకొరకైన సమాధానము దేవుని వద్దనుండి లభించకుండా ఆలస్యముగానే ఉండినది. పలు సంవత్సరములకు తరువాత కార్మైకేల్ మిషనరీగా ఇండియా వచ్చినప్పుడు ఇండియా చిన్నారులు, స్త్రీలు మరియు అందరి కన్నులు గోధుమ రంగులో ఉండినదానిని చూశారు. దీనిని చూసిన వారికి ఒకటే సంతోషము. చిన్ననాటినుంచే దేవుడు తన ప్రార్థనకు జవాబును అందించకపోవుట యొక్క రహస్యము ఇండియాకు వచ్చినతరువాతనే అర్థమయినది.

దేవుడు కొన్ని ప్రార్థనలకు సమాధానమునివ్వకుండా ఆలస్యము చేయున్నాడంతే, అందులో ఆయన యొక్క శాశ్వత తీర్మానము ఆశీర్వాదము ఉండును అన్నదానిని మనము మరచిపోకూడదు. “సహించిన వారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు సహనమునుగూర్చి వింటిరి, ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనిన్నారు.” (యాకోబు. 5:11). ప్రభువు మన యొక్క ప్రార్థనకు ప్రయాసమునకు సమాధానమునివ్వకుండా ఆలస్యము చేయునప్పుడు నిరీక్షణతో ఉండుట ఆవశ్యకము.

సాధారణముగా మనుష్యుల యొక్క జీవితములో దేవునియొక్క వాగ్దానము ఆలస్యమగునప్పుడు, సొమ్మసిల్లుట, ద్వేషములు కలిగి, దేవుని వదిలి వెనుతిరిగి వెళ్ళే పరిస్థితి కలుగుతుంది. కాని ప్రభువు యొక్క ప్రణాళికలు దర్శనము ఎల్లప్పుడు ఆలస్యము అయ్యేది లేదు అనేది ఎవ్వరికి అర్థం అయ్యేది లేదు. దేవుని ప్రణాళిక చొప్పున చేయువారిని దేవుడు ఎన్నడు ఎడబాయడు. మనము కోరుకొనినదానిని పొందుకొనుటకు లేదా ఒక విషయమును చేయుటకు ప్రయత్నించునప్పుడు ఆలస్యములు కలుగవచ్చును. దానిని తలంచి చింతించకుండా దేవునిని విశ్వసించి నడుచుకొనునప్పుడు మనము విజయము వైపుగా వెళ్ళుటకు అవుతుంది.

మీ జీవితములో మీరు ఎదురుచూచిన ఉద్యోగము, చదువు, వివాహము వంటి విషయములు నెరవేరకుండా ఆలస్యమగుచుండినట్లయితే, దానిని చూచి సొమ్మసిల్లిపోకుండా, కలతచెందకుండా ఉండుడి.

ఆలస్యమును తలంచి చింతించకుండా ప్రభువు అనుగ్రహించిన వాగ్దానములను ధృఢముగా పట్టుకొని, దేవుని యొక్క ఆశీర్వాదములను మీరు పొందుకొనుటకు ఆయన మిమ్మల్ని అర్హునిగా రూపొందించుచున్నారు. అని దేవుని విశ్వసించి యోసేపు వలే ప్రభువు యొక్క ఉద్యోగము కొరకు వేచియుండండి ఖచ్చితముగా ఒకరోజు ఆయన చెప్పినదానిని నెరవేర్చును.

కొన్ని సందర్భములలో, మనము పరిచర్య ఆహ్వానమును ధృఢపరచుకొని ముందుకు వెళ్లుటకు ఆలస్యము ఏర్పడవచ్చును. ఇటువంటి పనులలో మనము విశ్వాసములో సొమ్మసిల్లిపోయి, మన యొక్క ఆహ్వానములో సందేహించి వెనుతిరుగుచున్నాము. కాని, దేవుడిని నమ్ముకొనిన పిల్లల జీవితములో ఆలస్యములు మాత్రము కాదు. అన్ని మంచికే అనుకూలముగా జరుగును. కాబట్టి మనము తడబడవలసినటువంటి అవసరము లేదు.

చూడండి, నెహెమ్యా కూడా తన యొక్క హృదయములో తలంచిన కోరికను గురించి రాజు వద్ద పంచుకొనుటకు కొన్ని నెలలయినది. అయినను ఆ ఆలస్యము తప్పుకాలేదు. నెహెమ్యా యొక్క మొహములో కలిగిన దుఃఖము, అతని యొక్క మనస్సులోని దుఃఖము అని ప్రభువు తగిన సమయమునందు రాజునకు తెలియజేశారు. దీని ఫలితముగా నెహెమ్యా రాజుయొక్క దయను పొందుకొన్నాడు. కార్యము ఆలస్యము కాకూడదు అని, ప్రభువు పనిచేయుటకు ముందుగానే నెహెమ్యా తొందరపడి రాజుయొద్దకు వెళ్లియుండినట్లయితే ఏమి అయియుంటుందో!

ఆలస్యము నెహెమ్యా జీవితములోనే కాదు, దేవుని ఆహ్వానమును పొందుకొనిన అనేకుల యొక్క జీవితములోను మనము చూచుచున్నాము. ఇటువంటి పరిస్థితిలో ప్రభువును నమ్ముకొనియున్న పిల్లలకు ప్రభువు ఎల్లప్పుడు తోడుగా బలముగా ఉండును. ఆయన ఆలస్యము చేసినను చేయివిడువడు. కాబట్టి, మన హృదయములో ప్రభువు ఇచ్చిన దర్శనము నెరవేరుటకు ఆలస్యమయినను, విశ్వాసములోను, నమ్మకములోను సొమ్మసిల్లిపోకుండా ఉండెదము. ప్రార్థనతో దేవుని వెంబడించి ధృఢముగా పట్టుకొనెదము.



"ఆ దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును, సమాప్తమగుటకై ఆతురపడుచున్నది, అది తప్పక నెరవేరును, అది ఆలస్యముగా వచ్చినను దానికొరకు కనిపెట్టుము, అది తప్పక జరుగును, జాగుచేయక వచ్చును." (హబక్కూకు 2:3). ప్రభువు యొక్క చిత్తము ఆలస్యమగుటలేదు, అది సరైన సమయములోనే నెరవేరును. జీవితము యొక్క కఠినమైన పరిస్థితిలోనికి వెళ్ళిన యోసేపు, దావీదు, నెహెమ్యా, అబ్రాహాము వంటివారు పరిస్థితిని చూసి దేవుని ద్వేషించకుండా ఆయనను వదిలి వెనుతిరుగకుండా, 'ఆలస్యము ఎందుకు?' అని దేవునివద్ద ప్రశ్నించకుండా ఉండినందువలన, ప్రభువు వారితో కూడ వారిని ఆశీర్వదించారు. "మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమైయున్నది." (హెబ్రీ.10:36).

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా, మీకు నా యొక్క ఉన్నతమైన సలహా ఏమనగా, మీ యొక్క జీవితములో కలిగే ఆలస్యములను తలంచి చింతించకుండా, యేసయ్యను విశ్వసించి ఓరిమితో వేచియుండుడి.**

**"దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి." (1 పేతురు 5:6).**

**దేవుడు ఖచ్చితముగా మిమ్మల్ని ఆశీర్వదించి హెచ్చించును!**

# చరవాణిని నియంత్రించు !

TECH - 10

Hello స్నేహితుల్లారా, యేసయ్య నామములో శుభాకాంక్షలు ! ఈ Tech article ద్వారా మరలా మిమ్మల్ని కలుసుకొనుట మిక్కిలి సంతోషము. గడచిన నెల Meta AI గురించి అందరు తెలుసుకున్నాము. ఈ నెల ఇంకొక ఆసక్తికరమైన సమాచారముతో మిమ్మల్ని కలుసుకొనుటకు సిద్ధముగా ఉన్నాను. రండి articleలోనికి వెళ్దాము.




సాధారణముగా చరవాణిని మనము వాడేటప్పుడు, కొన్ని యాప్స్ లకు నిర్దేశించిన రుసుము చెల్లించి వినియోగించవలసిన పరిస్థితి ఉంటుంది. అటువంటి సమయములలో దానిని తప్పించుటకు కొన్ని mod apk అనబడే modified applications వినియోగించవచ్చును. Mod apk అనగా ప్రత్యేకించిన కొన్ని applicationలను ఎక్కువగా వినియోగములో ఉన్న వసతులు మాత్రమే కాకుండా అందులోను కొన్ని వసతులను చేర్చి modified application గా ప్రైవేటు మాధ్యమములో విడుదల చేసెదరు. ఈ విధముగా appలు android play storeలో ఉండినను అందులో ధనము చెల్లించి వినియోగించవలెను కాబట్టి అనేకులు ఈ mod apk-ను download చేసి దానిని వినియోగిస్తున్నారు. Android play store లేదా, private websiteలో download చేసి వినియోగించబడుచున్నందువలన అనేక భద్రత లోపాలు కలుగుటకు అవకాశమున్నది. ఒక appను మీరు మీ యొక్క చరవాణిలో స్థిరపరచునప్పుడు అది మీ యొక్క చరవాణిలో గల files, photos, location వంటి కొన్ని సమాచారములను వినియోగించుటకు అనుమతి అడుగును; అలా అడుగునప్పుడు మీరు అన్నింటికి allow అని ఇచ్చేటప్పుడు, మీకు తెలియకుండా మీ యొక్క ఒక్క చరవాణిలో చాయాచిత్రములు, కాంటాక్ట్ నెంబర్లు ఈ ప్రపంచములో మీరు ఎక్కడికి వెళ్ళారు వచ్చారు అనే సమాచారము మరియు google search history వంటి సమాచారమును, మీరు మొహము తెలియని మూడో వ్యక్తికి ఇచ్చివేయుచున్నారు అని అర్థం. దీని ద్వారా తరువాతి కాలములో మీ యొక్క వ్యక్తిగత విషయములను దొంగలించి, లేదా మీ యొక్క దృష్టికి రాకుండానే మీ యొక్క కెమెరా మైక్ ను వినియోగించి మీ యొక్క విషయములను రహస్యముగా నమోదు చేసుకొని మిమ్మల్ని బెదిరించుటకు అవకాశమున్నది.

కాబట్టి యవ్వనస్థులైనటువంటి మీరు మీ తల్లిదండ్రులకు మీ యొక్క తోడబుట్టినవారికి దీని గురించి అవగాహన కలిగించవలెను. ఒక వేళ ఈ విధముగా మీరు కొన్ని appsను డౌన్ లోడ్ చేసియుండినట్లయితే అది ఇప్పుడే uninstall చేసేందుకు మిమ్మల్ని ప్రేమతో గుర్తు చేస్తున్నాను. అదే విధముగా clone app అనబడే ప్రత్యామ్నాయ ఆప్స్ ను మీరు వినియోగించుటను నివారించవలెను. ప్రత్యేకముగా Whatsapp ప్రత్యామ్నాయమైన clone app గ GB Whatsapp అనబడే యాప్ ఒకటి కలదు. అందులో whatsappకన్నా ఎక్కువ వసతులు కలదు; కాని మీ యొక్క భద్రత పూర్తిగా దీని ద్వారా ప్రభావితమయ్యే అపాయము ఉన్నది. **GB Whatsapp** ద్వారా మీ యొక్క చరవాణిలో గల కాంటాక్ట్ సంఖ్యలు, కెమెరా, mic, files అని అన్నింటిని హ్యాక్ చేయుటకు ఎక్కువగా అవకాశమున్నది. కాబట్టి అభివృద్ధి చెందుచున్న సాంకేతికతను నియంత్రించుటలో గమనికతో ఉండెదదు. సాంకేతికత ద్వారా ప్రభువు యొక్క నామమును హెచ్చించుటకు ప్రయాసపడెదము.





# చిప్పలో ముత్యం

# హాగరు

కథాపాత్రయొక్క పేరు – హాగరు
పేరుకు అర్థం – తిరిగేది

## హాగరు చరిత్ర

హాగరు తల్లిదండ్రల యొక్క కరువు నిమిత్తము ఐగుప్తు రాజునకు ఆమెను బానిసగా అమ్మివేశారు. అబ్రాహాము ఐగుప్తుకు వెళ్ళినప్పుడు సారాయిని తన సహోదరి అని చెప్పినదానిని బట్టి ఫరో యొక్క ప్రభువులు సారాను కోటలోనికి తీసుకొని వెళ్లారు. అబ్రాహామును సారాయొక్క అన్న అని తలంచి అతనిని వసపరచుకొనుటకు ఫరో అబ్రాహామునకు అనేక గొఱ్ఱలు, మేకలు, పశువులు, గాడిదలు, పనివారు, పనికత్తెలు, కంచర గాడిదలు, ఒంటెలు బహుమతిగా ఇచ్చారు. కాని ప్రభువు ఫరోను అతని ఇంటివారిని మహా గొప్ప తెగుళ్ళచేత బాధించారు. ఇందు చేత ఫరో అబ్రాహామును, అతని భార్యను అతనికి కలిగిన అన్నింటిని పంపివేసెను. అందులో వచ్చిన పనికత్తెలలో హాగరు ఒకరు (ఆదికాండము. 12:10-20).

## దేవుని యొక్క దూతను కలుసుకొనుట



హాగరు గర్భవతియైయుండునప్పుడు తన యజమానురాలిని (సారా)ను వదిలి అరణ్యమునకు వెళ్లెను. అక్కడ ప్రభువు దూత హాగరును కలుసుకొని ఆమెని ఆశీర్వదించి ఆమె యొక్క సంతతి ఎలా ఉండునని తెలియజేశాడు. ఆ స్థలములో హాగరు ప్రభువు, "చూచుచున్న దేవుడవు నీవే" అని పేరుపెట్టెను (ఆదికాండము. 16:13), లేఖనములో అనేక దేవుని పిల్లలు ప్రభువు తమతో మాట్లాదిన స్థలమునకు పేరుపెట్టియున్నారు. కాని మొట్టమొదటగా "చూచుచున్న దేవుడవు నీవే" అని దేవునికే పేరుపెట్టిన స్త్రీ హాగరు మాత్రమే. బానిసయైన హాగరు ప్రభువును గురించి అబ్రాహాము వద్దనుంచి తాను ఎరిగియుండవచ్చును. హాగరు ప్రభువు వద్ద ఉంచియున్న ప్రేమను చూచి రెండుసార్లు దేవుడు ఆమెని నేరుగా కలుసుకొని ఆమెకు వాగ్దానమునిచ్చి ఓదార్చారు. హాగరు ప్రభువును అంతగా రుచించియుండినందువలన తాను తనను కలుసుకొనిన ప్రభువుకే పేరుపెట్టి ఆయనను మహిమపరచినది.

**ప్రియమైన యవ్వనస్థులారా! హాగరు దేవుని ఎరుగని ఒక అన్య స్త్రీగా ఉండినను, ఆమె యొక్క శ్రమలో ప్రభువును తనకు తోడుగా ఉంచుకొని, దేవుని దర్శించెను; దాని ద్వారా ఆయన ప్రేమను రుచిచూచినది. మనము కూడ దేవుని తెలుసుకుంటేనే చాలదు; హాగరు వలె ఆయనను ప్రతిక్షణము రుచిచూడవలెను.!**







# యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక

ఉజ్జీవములో యవ్వనస్థులు వినియోగించబడుటకును, ఉజ్జీవ జ్వాలను వ్యాపింపజేయుటకును, గడచిన జూన్, జూలై మరియు ఆగష్టు నెలలో పొల్లాచ్చి, సురండై, వేళ్ళచ్చేరి, తిరుప్పూర్ జిల్లా" మడతుళత్తూర్, ఆళంగుళం, మైలాడుదురై, ఉళుందూర్ పేట్టయ్, తిరువణ్ణామళయ్, దీసయిన్ విళయ్, దిండివణం, పయణి మరియు ఊతుకోట్టయ్ వంటి ప్రాంతములలో యవ్వనస్థుల ఉజ్జీవ కూడికలు నిర్వహించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. ఇందులో పాష్టరు శిరవణన్, సహో. అవినాష్, సహో.సతీష్ కుమార్ మరియు సహో.కాలేబ్ తదితరులు దేవుని సందేశమందించి, వచ్చియున్న యవ్వనస్థులను అభిషేకములో నడిపించారు. ఇందులో సుమారు **3450 యవ్వనస్థులు** కలుసుకొన్నారు. అనేకులు క్రొత్త అభిషేకమును పొందుకొని తమ తాళుకాలలో, గ్రామములలో సువార్తను ప్రకటిస్తాము అని అప్పగించుకొని **1,33,280 కరపత్రములను** తీసుకొని వెళ్లారు. దేవునికే మహిమ!





























# నైసుగా నరకం!

భాగం – 8

హెలో friends! మనలను నరకమునకు తీసుకొనిపోవుటకు సాతాను చేతిలో తీసుకొనిన ఉపకరణములే పాపము. గడచిన నెల భయమును గురించి స్పష్టముగ తెలుసుకున్నాము. ఈ నెల దేనిని చేయకుండా ఉండినట్లయితే పరలోకమునకు వెళ్లుటకు కుదరదు అని చూడబోవుచున్నాము.

## God's దేవుని చిత్తము Will



క్రైస్తవ జీవితము అనేది కేవలం భక్తియైన జీవితము మాత్రము కాదు. ఏదో సండే churchకి వెళ్ళాము, కానుక చెల్లించాము, prayer చేశాము, బైబిల్ చదివాము అని కేవలం భక్తితో ఉండుట కాదు. దేవుని చిత్తము చొప్పున జీవించుటయే నిజమైన క్రైస్తవ జీవితము.

ప్రతియొక్క మనిషికి ఒక్కొక్క విధమైన ఆశ, కోరిక లేదా చిత్తము ఉంటుంది, "నేను అలా కావాలి, ఇలా కావాలి, ఈ విధమైన అమ్మాయి కావాలి, ఈ విధమైన అబ్బాయి కావాలి, ఈ కంపెనిలో work చెయ్యాలి, ఇంత salary కావాలి, ఈ countryకి వెళ్ళాలి" అని చెప్పుకుంటూ వెళ్ళవచ్చును. మన చుట్టు ఉండే వస్తువులను చూడండి. Fan గాలి వీచుటకు, light వెలుగును ఇచ్చుటకు రూపొందించబడినది. ఇలా రూపొందించబడిన ప్రతి ఒక్క వస్తువుకు ప్రత్యేక ఉద్దేశము కలదు. మనిషి ద్వారా రూపొందించబడిన ఒక వస్తువుకే ఒక ప్రత్యేక ఉద్దేశము ఉండినట్లయితే, దేవుని యొక్క రూపము చొప్పున రూపొందించబడిన మనకు ఎంత గొప్ప పెద్ద ఉద్దేశము ఉండును??



దేవుడు తన ద్వారా సృజించబడిన ప్రతి ఒక్కరి మీద ఒక చిత్తము ఉంచియున్నారు. ఆ చిత్తము చొప్పున ప్రతిఒక్కరు చెయ్యవలెనని ఎదురుచూచుచున్నాడు. యేసయ్య తండ్రి చిత్తము చొప్పున చేయుట కొరకే భూమికి దిగివచ్చారు (యోహాను 6:38).

తండ్రి చిత్తము చొప్పున చేసి ముగించుటే యేసయ్య యొక్క భోజనముగా ఉండినది (యోహాను 4:34). సిలువ శ్రమలకు ముందుగా గెత్సెమనే తోటలో "సాగిలపడి నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను." అని తండ్రి చిత్తమునకు అప్పగించుకొని ప్రార్థన చేశారు (మత్తయి. 26:39). యేసు తండ్రి యొక్క చిత్తము చొప్పునే తనను తాను అప్పగించుకొన్నారు (గలతీ. 1:4).

- దేవుని చిత్తమును చెయ్యవలెను (ఎఫెసీ. 6:6)
- దేవుని చిత్తము ఏమిటని గ్రహించవలెను (ఎఫెసీ. 5:17).
- దేవుని చిత్తమును ఎరిగే జ్ఞానము మనకు కావలెను (కొలొస్స.1:9) అని లేఖనము చెప్పుచున్నది.

అపొస్తలుడైన పౌలును దేవుడు కలుసుకొనిన తరువాత, పౌలు దేవుని వద్ద చేసిన మొదటి ప్రార్థన, 'ప్రభువా నేను ఏమి చేయుటకు చిత్తముగా ఉన్నారు' అనేదే. దేవుడు

దావీదునుగురించి, "దావీదు నాయిష్టానుసారుడైనవాడిన చూశాను; నాకు యిష్టమైనదంతయు అతను చేయును" అని సాక్ష్యము చెప్పెను (అపో.13:22).

## చిత్తములో మూడు రకములు కలవు.

### సాధారణమైన దేవుని చిత్తము

- అన్నింటిలోను స్తోత్రము చెల్లించుట (1 థెస్సలో. 5:18).
- మనము పరిశుద్ధులుగా మారవలెను. (1 థెస్సలో. 4:3).
- అందరు రక్షించబడుట సత్యమును ఎరిగే జ్ఞానము పొందుకొనవలెను (1 తిమోతి. 2:4).
- మనము యుక్తప్రవర్తనగలవారై అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట (1 పేతురు 2:15).

ఇవంతా సాధారణముగా దేవుని చిత్తము.

### అనుమతించబడిన దేవుని చిత్తము

కొన్ని విషయములలో దేవుడు No చెప్పేటప్పుడు, 'లేదు నాకు అదే కావాలి అని పట్టువదలక ఇంకా ప్రార్థించేటప్పుడు దేవుడు ఇష్టము లేకుండా దానిని అనుమతించును. ఉదాహరణముగా, 'విశ్వాసికి అవిశ్వాసికి సంబంధము ఏది' అని లేఖనము చెప్పుచున్నది. కొందరు ప్రేమించి ఈ పురుషుని లేదా ఈ స్త్రీని నేను వివాహము చేసుకుంటాను అని చెప్పేటప్పుడు, దేవుడు దానిని మిక్కిలి బలవంతము చేసి అడుగుచున్నారు అనేదానికొరకు ఇష్టము లేకుండా అనుమతించును. అది అనుమతించబడిన దేవుని చిత్తము. కాని దాని ద్వారా వచ్చే పర్యవసనాలకు దేవుడు బాధ్యులు కాదు.

### సంపూర్ణ దేవుని చిత్తము

అబ్రాహాము ఎలియేజరును ఇస్సాకు కొరకు అమ్మాయిని చూసేటప్పుడు పంపినప్పుడు, ప్రభువు ఎలియేజరువద్ద అడిగిన గుర్తులచొప్పునంత రెబెక్కాను సిద్ధము చేసియుండుట దేవుని యొక్క సంపూర్ణ చిత్తము.



## దేవుని చిత్తము చొప్పున చేయునప్పుడు వచ్చే ఫలితములు

- చిత్తమైనదానిని చేసినట్లయితే ఆలకించును (యోహాను 9:31).
- చిత్తముచొప్పున చేయువాడు ఎన్నటికి నిలిచియుండును (1 యోహాను 2:17).

## సరే... దేవుని చిత్తము తెలుసుకొనుట ఎలా?

దేవుని చిత్తమును తెలుసుకొనుటకు మన మనస్సు క్రొత్తదిగా మారవలెను. మన ఆలోచన యేసయ్య ఆలోచన లాగ మారవలెను (రోమ 12:2), మనము ప్రభువుతో గల సంబంధములో లోతుకు ఎదిగే కొలది పరిశుద్ధాత్ముడు మనలను చక్కగా నడిపించి తన చిత్తమును బయలుపరచును.

## దేవుని చిత్తమును నెరవేర్చకుండా పోవుట వలన కలిగే ప్రభావములు

- సౌలు రాజుద్వారా అమలేకీయులను నాశనం చేయవలెనన్నదే దేవుని చిత్తము. కాని సౌలు అమలేకీయులను పూర్తిగా నాశనం చేయకుండ పోయినందువలన రాజు స్థానమునుంచి త్రోసివేయబడ్డాడు.
- బిలాము దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా చేసినందువలన ఖడ్గముచేత మరణించాడు.
- యోనా ప్రభువు యొక్క చిత్తమునకు బదులుగా చేయుటకు ప్రయత్నించినప్పుడు మత్స్యము అతనిని మ్రింగివేసెను.

ప్రియమైన స్నేహితుల్లారా! దేవుడు మన జీవితములో ఏమి చేయుటకు చిత్తముగా ఉన్నారో దానిని చేయుటకు మనల్ని మనము పూర్తిగా అప్పగించుకొనునప్పుడు అది నెరవేరును. దేవుని చిత్తము తెలుసుకొని దానిప్రకారముగా చేయని సేవకుడు అనేక దెబ్బలు కొట్టబడును అని లేఖనము చెప్పుచున్నది (లూకా 12:47). మనము యేసయ్య నామములో ప్రవచనము చెప్పియుండవచ్చును, అపవాదులను తరిమియుండవచ్చును, అనేక అద్భుతములను చేసియుండవచ్చును; కాని ఆయన చిత్తము చొప్పున చేయువాడే పరలోకమునకు వెళ్ళుటకు అవుతుంది (మత్తయి 7:21-23), లేదంటే నరకమునకే వెళ్ళవలెను.

అపవాధియైనవాడు మనల్ని దేనిని చేయనివ్వకుండా అడ్డగించి నైనుగా మనలను నరకమునకు తీసుకొని వెళ్ళుటకు తీవ్రముగా కృషిచేయుచున్నాడు. అందువలన మెలకువగా ఉండి మనమీద ఉంచబడియున్న దేవుని చిత్తమును నెరవేర్చి పరలోక భాగ్యమును పొందుకొనెదము.

Okay friends, రాబోయే నెల నరకమునకు హేతువైన ఇంకొక పాపమును గురించి తెలుసుకుందాము.



# రైలు ప్రయాణం

భాగం – 7



**సోమవారం సాయంత్రము తాంబరం-బీచ్ వెళ్ళు రైలులో ఆతృతతో కొంచెం బెణుకుతోను ఆంధ్ర విక్కీని కలుసుకొనుటకు వేచియుండగా... విక్కీ, రైలులో ఆంధ్ర ఉండే భోగి వెదకి ఎక్కారు.**

**విక్కీ:** (వికసించిన మొహముతో, సంతోషముతో) ఆంధ్ర, నీవు చెప్పినట్లుగానే నా ఉద్యోగమునకు ఏమి కాలేదురా... చివరి సమయములో నేను ఇంతకు ముందు చేసిన ఉద్యోగమును చూసి, నన్ను ఉద్యోగములో కొనసాగమని చెప్పారు.

**ఆంధ్ర:** Thank you Jesus అని సంతోషములో చెప్పారు.

**విక్కీ:** నాకొరకు prayer చేసినందుకు thanks ఆంధ్ర.

**ఆంధ్ర:** నాకు thanks చెప్పేదానికన్నా... యేసయ్యకు మాత్రమే నీవు కృతజ్ఞతలు చెప్పాలి.

**విక్కీ:** (మౌనముగా తల ఆడించి)....సరేరా.

**ఆంధ్ర:** ప్రపంచములో జరిగే విషయము మన జీవితములో జరిగినట్లయితేనే దానియొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది విక్కీ.

**విక్కీ:** అవును ఆంధ్ర, ఎందరో ఉద్యోగమును కోల్పోయారు అని వార్తలను వినేటప్పుడంతా అర్థం కాలేదు, దానికన్నా నా కంపెనీలోనే చాలా మంది ఉద్యోగమును కోల్పోయారు... అప్పుడు కూడ నాకు ఆ నొప్పి తెలియలేదు... కాని ఈ 2 రోజులలో దానిని గ్రహించాను.

**ఆంధ్ర:** నీకు ఇంకొక దిగ్భ్రాంతికరమైన వార్తను చెప్పేదా...?

**విక్కీ:** ఏమిరా? ఒకా దిగ్భ్రాంతి కరంగా చెబుతున్నావు.

**ఆంధ్ర:** ఆఫ్రికా ఖండములో ఉండే నమీబియా దేశములో ఆహార కొరత ఏర్పడి, ఆ దేశపు ప్రభుత్వము తమ దేశములో ఉండే 700 వన్యమృగాలను చంపి తన ప్రజలకు ఆహారమందించబోవుచున్నారంటా, అందులో 150 మృగములు చంపబడి యున్నది.



**విక్కీ:** ఎప్పుడ్రా ఇదంతా జరిగింది?

**ఆంద్ర:** ఈ మధ్య కాలములో ప్రపంచమంతటా దీని గురించి మాట్లాడుచున్నారు...

**విక్కీ:** ఇలా వన్యమృగాలను చంపే స్థాయికి వెళ్లేంతవరకు ప్రభుత్వము ఏమి చేస్తున్నది... (ఆతృతగా అడిగాడు)

**ఆంద్ర:** ప్రభుత్వాన్ని మాత్రమే పూర్తిగా తప్పుపట్టలేము...

**విక్కీ:** అప్పుడు కారణము ఏమి?

**ఆంద్ర:** నమీబియా దేశములో, గడచిన కొద్ది రోజులుగా వర్షము లేనందువలన పెద్దమొత్తములో వ్యవసాయములు ప్రభావితమయ్యి ఆహార ఉత్పత్తి ఆపివేయబడినది. ప్రకృతి మార్పు, ఎల్నినో వంటివి ఇందుకు కారణముగా ఉన్నది...

**విక్కీ:** ఎంతమంది దీనివల్ల ప్రభావితమయ్యి యున్నారు?

**ఆంద్ర:** ఆ దేశపు ప్రజలలో సగము మంది అనగా సుమారు 14 లక్షలమంది అని చెబుతున్నారు. ఇది గడచిన 100 సంవత్సరములలో లేని కరువు అని చెప్పబడుచున్నది.

**విక్కీ:** మన పరిస్థితి ఎంతో పరవాలేదు... దీని పరిష్కారము ఏమి?

**ఆంద్ర:** అమెరికా, జపాన్ మరియు ఇండియా వంటి దేశములు సహాయము చేయుటకు ముందుకు వచ్చియున్నది. కాని ఇది ఎలా మార్పును ఇస్తుంది అని కాలమే సమాధానము చెప్పాలి.

**విక్కీ:** ఏదో మంచిది జరిగినట్లయితే సరి.

**ఆంద్ర:** ఇటువంటి కరువులు అంత్యకాలములో వచ్చునని పరిశుద్ధ గ్రంథములో చెప్పబడియున్నది. ఇందులో నుంచి తప్పించుకొనుటకు ఒకటే మార్గము యేసు క్రీస్తు మాత్రమే. సరేరా ఇదంతా వదులు... యేసు నీకు మంచిది చేసియున్నారు, వచ్చే నెల నీవు **church**కు వచ్చేయ్.

**విక్కీ:** నాకు వచ్చేందుకు ఇష్టమే... కాని అక్కడ జరిగేది ఏమి నాకు అర్థం కాలేదు. సరే... నీవు చెప్తున్నావు కాబట్టి వస్తాను కాని బయటే ఉంటాను.

**ఆంద్ర:** నీ ఇష్టం... కాని తప్పకుండా వచ్చేయ్.

(ఇంత పెద్ద మార్పు వచ్చినదే పెద్ద విషయము అని తలంచుకొనెను మార్పు)

వీరి యొక్క సంభాషణ కొనసాగును...

యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

# ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**

# వరముకలిగిన తిమోతి


భాగము-10





Hi friends, ఎలా ఉన్నారు? మీ అందరికి యేసు క్రీస్తు నామములో నా యొక్క ప్రియమైన శుభములు! ఈ నెల పత్రికలో మిమ్మల్ని మరలా కలుసుకొనుటలో మిక్కిలి సంతోషించుచున్నాను.

ఇంతవరకు మనము తిమోతియొక్క నేపథ్యమును, ఆయన యొక్క పరిచర్యలను గురించి, ఆయన ఎదుర్కొనిన సవాళ్ళను గురించి, ఆయన క్రీస్తు కొరకు చూపిన వైరాక్యమును గురించి, ఆయన వ్రాసిన పత్రికలను గురించి చూశాము.



ఒక సాధారణ యవ్వనస్థుడు ఈ ప్రపంచమును కదిలించే సేవకునిగా మారుటకు దుడ్డుకర్రగా ఒకరు ఉండియుండాలి కదా? అలా తిమోతికి దుడ్డుకర్రగా ఉండినవారే పౌలు. తనకు తరువాత మందను నడిపించుటకు ఒక మంచి నాయకుడిని లేపుట మంచి సేవకుని సూచన. ఎలా మోషే యెహోషువాను తనకు తరువాత అని రూపొందించారో, అదే విధముగా పౌలు తిమోతిని రూపొందించారు అనేదానిలో సందేహము లేదు.

ఈ శీర్షికలో పౌలుకు తిమోతికి మధ్యలో ఉండిన ఒక అందమైన ఆత్మీయ బంధమును గురించి చూద్దాం. రండి శీర్షికలోనికి వెళ్దాం.

## తండ్రికి బిడ్డకు తగిన బంధం

"అతని యోగ్యత మీరెరుగుదురు. తండ్రికి కుమారుడేలాగు సేవచేయునో అలాగే అతడు నాతో కూడ సువార్త వ్యాపకము నిమిత్తము సేవచేసెను" ఫిలిప్పీ.2:22.

పౌలు మరణము వరకు తిమోతి అతనికి ఒక కుమారుని వలె ఉండెను. వారిరువురును మధ్యగల బంధము ఒక తండ్రికి బిడ్డకు గల బంధము వలె ఉండినది. "మీ క్షేమ విషయమై నిజముగా చింతించువాడు అతని వంటివాడేవడును నాయొద్ద లేడు" అని పౌలు తిమోతిని గురించి ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 2:20లో చెప్పుచున్నాడు.


దీని నుంచి ఒక బిడ్డనుంచి తండ్రి యొక్క స్వభావముండుటను చూడగలము. అదేవిధముగానే తన యొక్క ఆత్మీయ తండ్రియైన పౌలువలె ప్రభువుకు భయపడి తనకు ఇవ్వబడిన ప్రతి ఒక్క పరిచర్యలలోను నిజముగానే ఉండాలి అనే నిజాయితీ తత్వము, ప్రజలను విచారించే శ్రద్ధ తిమోతి వద్ద ఉండుటను మనము చూడవచ్చును.

మనమందరము ముందుగానే ఎరిగియుండినట్లుగానే పౌలుకు, తిమోతికి అతిపెద్ద సంతతి విరామముండెను. ఎల్లప్పుడు యవ్వనస్థులు, యవ్వనస్థులతోనే స్నేహం చేసేందుకు ఇష్టపడతారు. కాని ఇక్కడ ముసలివాడైన పౌలుకు, యవ్వనస్థుడైన తిమోతికి గల స్నేహం లోతుగా ఉండినది.

ఎల్లప్పుడు వృద్ధులు ఒక సలహా ఇచ్చినట్లయితే, ఆలోచన ఇచ్చినట్లయితే అది యవ్వనస్థులకు నచ్చదు. దానిని అంగీకరించుటకు బదులుగా వివాదము చేసెదరు. వారిని ఎదిరించి మాట్లాడుతారు. 'మీకంతా ఏమి తెలుసును' అని సులభముగా చెప్పేసి వారిని అవమానించి వెళ్ళిపోతారు.

కాని మనము లేఖనములో అనేక స్థలములలో పౌలు తిమోతిని గురించి సలహాలను, సూచనలను, హెచ్చరికలను ఇచ్చియుండుటను చూచుచున్నాము. అవి అన్నింటిని గైకొనుటకును, వెంబడించుటకును తిమోతి జాగ్రత్తగా ఉండుటను దానికి లోబడియుండుటను ఇంకొ మాటలేకుండా వాటిని అంగీకరించుటను మనము చూడగలుగుచున్నాము.

ఒక తండ్రి మాటను తప్పని బిడ్డ వలె పరిచర్యలోను, అన్ని విషయములలోను పౌలుకు ఒక బిడ్డవలె ఉండెను. మన శీర్షిక యొక్క కథానాయకుడు.



## గురువుకు శిష్యునికి గల బంధం

అంతేగాక పౌలు నావలె మనస్సుకలిగినవాడు అని చెప్పడము వలన తిమోతి, పౌలువలె ఆలోచించేవాడు అనేదానిని మనము చూచుచున్నాము. పౌలు వయస్సులో పెద్దవాడు. తిమోతి యవ్వనస్థుడు. ఒక ముసలివాడిని వల యవ్వనస్థుని వలన ఆలోచించుటకు సాధ్యపడదు. ఏలయనగా ముసలివారు పలు అనుభవములను జీవితములో ఉంచుకొనియుండెదరు. దీనినుంచి తిమోతి తన గురువైనటువంటి పౌలువలె ఆలోచించుటలో ముదిరినవాడు అని తెలుసుకొనుచున్నాము.

ఇక్కడ తిమోతి కేవలం మాట చేత మాత్రమే పౌలు వద్దనుంచి నేర్చుకొన్నదానిని ఉపదేశముగా చెప్పేవానిగా మాత్రము కాకుండా, ఆయన ఎలా క్రీస్తు యొక్క అడుగుజాడలను వెంబడించారో దాని వలెనే తానుకూడ వెంబడించే శిష్యునిగా ఉండెను.

## యజమానుని సేవకునికిగల బంధం

తిమోతి పౌలుకు ఒక మంచి స్నేహితునిగాను ఉన్నారు. ఆకలిలోను, దప్పులలోను, కరువులోను, కావలిలోను అన్ని మంచి, కష్టసమయములలో, ఇతర సేవకులు తనని వదిలి వెళ్ళినప్పుడును పౌలుతో చివరి వరకు తన యజమానుని వదిలి వెళ్లలేని మంచి సేవకునిగా తిమోతి ఉన్నారు.

## మంచిని కోరే స్నేహితుడు

నీరు మరియు త్రాగుటను మానివేసి, నీ కడుపుయొక్క మంచి కొరకు, నీకు అప్పుడప్పుడు ఏర్పడే అనారోగ్య పరిస్థితి నిమిత్తము కొంచెం ద్రాక్షరసము ఉపయోగించు అని లేఖనములో తిమోతికి సలహానిచ్చుచున్నాడు.

దీనినుంచి తిమోతికి అప్పుడప్పుడు అనారోగ్య పరిస్థితి కలిగియుండినది అని తెలుసుకొనుచున్నాము. బలహీనతల మధ్యలోను కుంటి సాకులు చెప్పకుండా తిమోతి క్రీస్తు కొరకు అలసిపోకుండా శ్రమించాడు. మనమందరికినీ ఒక well wisher ఉంటారు. అలాగే కదా? పౌలు తిమోతి ఆరోగ్యము మీద శ్రద్ధగల well wisherగా ఉన్నారు.

**చూశారా FRIENDS, పౌలుకు తిమోతికి ఎంత అంతమైన సంబంధము ఉన్నది అనేదానిని! మనకు మనము క్రీస్తు యేసునందు నడిపించే నాయకులకును గల సంబంధము ఎలా ఉంటుంది అనేదానిని ఆలోచించి చూచెదము. మనము అప్పుడప్పుడు వారితో సంబంధములో ఉన్నామో? తిమోతివలె మనము వారిని ఘణపరచి, వారి యొక్క మాటలకు లోబడుచున్నామా? లేదా మనము వారిని తట్టివేయుచున్నామా? ప్రభువు ఇచ్చియున్న ఆత్మీయ తండ్రి, తల్లులు లభించియున్న సంపదలు.**


**తిమోతి అనే విత్తనము మొలచి మ్రానుగా ఎదిగి, అనేకులకు మంచి ఫలములను ఇచ్చుటకు పౌలు అనే తోటమాలి అవసరము. అదేవిధముగా మనము కూడ మ్రాను ఎదుగుటకు మంచి ఫలములను ఇచ్చుటకు ఆత్మీయ తల్లిదండ్రులు అవసరము. వారియొక్క ఖండనలు, ఆలోచనలు క్రీస్తునకు నేరుగా మనలను నడిపించును. వారు లేకుండా మన ద్వారా ఒంటరిగా క్రీస్తునందు ఎదుగుటకును సాధ్యపడదు, పనిచేయుటకు సాధ్యపడదు కాబట్టి ఆలోచించి పనిచేద్దాం.**

వీర శకం కొనసాగును....

# ప్రార్థించే హస్తములతో

## నవంబరు – 2024

- ఇశ్రాయేలు ఇజ్బొల్లా మధ్యలో యుద్ధముద్వారా ఏర్పడిన ఆందోళనకరమైన పరిస్థితులు ఆపివేయబడుటకు ప్రార్థించుదాం.
- హమాస్ తీవ్రవాదముచేత సుమారు 1200 ఇశ్రాయేలీయులు చంపివేయబడియున్నారు. ఇంకను ఇటువంటి మరణములు సంభవించకుండా యుద్ధములు ముగింపునకు వచ్చుటకు ప్రార్థించుదాం.
- లెబనానులో – ఇజ్బొల్లా సంస్థవారు వినియోగించిన పేజర్లు పేలి చెదరుటలో 12 మంది ప్రాణాలు కోల్పోయియున్నారు. గాయపరిచబడియున్న 400 మంది స్వస్థతను పొందుకొనుటకు ప్రార్థించుదాం.
- ఉక్రైన్ రష్యా యుద్ధము ఆపివేయబడునట్లును, రెండు దేశముల మధ్యను సమాధానము కలుగునట్లును ప్రార్థించుదాం.
- వైమానిక నిలయములలో ప్రయాణికులకు బసచేయుటకు వసతులు చేయబడుటకును, వైమానిక నిలయములు మరమ్మత్తులు చేయబడుటకును ప్రార్థించుదాం.
- విమానాలలో ఏర్పడే అంతరాయాలు ద్వారా కలిగే విపత్తులు ఆటంకపరచబడునట్లు, విమానములు సరైన పద్ధతిలో కాపాడబడునట్లు ప్రార్థించుదాం.
- విమాన సారథులకు దేవుడు మంచి జ్ఞానమునిచ్చుటకు, స్పష్టమైన చూపు కలుగుటకును ప్రార్థించుదాం.
- ఇకామర్స్ ఆటలలో చెడును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము చట్టమును తీసుకొని వచ్చుటకు ప్రార్థించుదాం.
- ఇకామర్స్ ఆట మోహముచేత మానసిక స్థితికి సంబంధించిన రోగములకు లోనయియున్న యవ్వన తరమువారు స్వస్థతను పొందుకొనుటకు ప్రార్థించుదాం.
- దీని కారణముగా చదువును, ఆలోచించే శక్తిని కోల్పోయియుండే యవ్వనస్థులు అందులోనుంచి విడుదలను పొందుకొనుటకు ప్రార్థించుదాం.
- ఇండియా దేశములో గల అందరు స్త్రీల యొక్క భద్రత కొరకు ప్రార్థించుదాం.
- స్త్రీలకు వ్యతిరేకముగా జరిగే లైంగిక వేదింపులు ఆటంకపరచబడునట్లును, అమ్మాయిలకు తగిన భద్రత కలుగునట్లు ప్రార్థించుదాం.
- స్త్రీలకు మరియు యవ్వన బాలికలను తరలించి, దాని ద్వారా ఆదాయమును పొందే మాఫియా గుంపులు కనిపెట్టబడునట్లును, వారికి తగిన శిక్ష విధించునట్లు ప్రార్థించుదాం.
- ఇండియాలో గల కర్మాగారములు అభివృద్ధి చెందునట్లును, ఇండియా దేశము ఆర్థికంగా అభివృద్ధి చెందునట్లును ప్రార్థించుదాం.
- సంఘములలో ఉండే విభజించే ఆత్మలు బంధించబడునట్లు ప్రార్థించుదాం.
- సంఘము యొక్క ఉజ్జీవము కొరకు సిద్ధపరచబడునట్లును, యవ్వనస్థులు ప్రభువు కొరకు సైన్యముగా లేచునట్లును ప్రార్థించుదాం.
- సంఘములలో ఏకమనస్సు కలుగునట్లును, సంఘము విశ్వాసులకును, బోధకులకును ఐక్యత కలుగునట్లును ప్రార్థించుదాం.




- సంఘములలో పరిశుద్ధత కలుగునట్లును, పరిశుద్ధ సైన్యముగా ప్రభువు రేపునట్లు ప్రార్థించుదాం.
- దేశము మొత్తము పలు రాష్ట్రములలో వర్షముచేత ప్రభావితమైన ప్రజలు కాపాడబడునట్లును, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండునట్లు ప్రార్థించుదాం.
- ఇండియా సైన్యములో ఉద్యోగము చేయుచున్న 1.2 మిలియన్ వీరులు కాపాడబడునట్లును, వారికి మంచి జ్ఞానము కలుగునట్లును ప్రార్థించుదాం.
- యుద్ధముచేత కలిగే సైనికుల ప్రాణనష్టములు ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.
- సైన్యములో వీరులలో ఉండే ఆందోళనకరమైన మానసిక స్థితి మారునట్లును, దేవుని పాలన వారిని కమ్ముకొనునట్లు ప్రార్థించుదాం.
- ఉగ్రవాదులయొక్క తాకిడివలన సరిహద్దులలోగల ఆందోళనకరమైన పరిస్థితి మారునట్లు ప్రార్థించుదాం.
- ములను వదిలి దేశముకొరకు తమ జీవితమును అప్పగించుకొని నిలబడు సైన్యములోని వీరులు యొక్క కుటుం బములు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.
- వేసవికాల పరిస్థితులవలన వ్యవసాయ నేలలు ప్రభావితమయియున్నవి. మంచి వర్షము కురిసి వ్యవసాయ నేలలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.
- రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గుటవలన, తగిన నీరు లేకుండా పంటలు బాధించబడుట ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.
- అతి వర్షముచేత ఆహార నిల్వలు పాడవ్వడమువలన, అత్యావసర వస్తువుల యొక్క ధర ఎక్కువయి యున్నది. ఇందువలన పేద-దీన ప్రజలయొక్క జీవితము ప్రభావితము కాకుండునట్లు ప్రార్థించుదాం.
- ఆంధ్రాలో వర్షము వరదచేత ప్రభావితమయ్యి యున్న 4.15 లక్షల మంది ప్రజ్ల యొక్క అవసరతలు నివృత్తి చేయబడునట్లు ప్రార్థించుదాం.
- వర్షముచేత తమ నివాస స్థలములను, సొంతములను కోల్పోయి పరితపించు ప్రజలయొక్క కొరతలు నివృత్తి చేయబడునట్లు ప్రార్థించుదాం.
- వర్షము చేత కలిగే మరణములు ఆటంకపరచబడునట్లును, ఆశీర్వాదకరమైన వర్షము కురియునట్లును ప్రార్థించుదాం.

# NISUIN BERIYTH

## (వివాహ నిబంధన)

### భాగం – 10





Hello యవ్వనస్థులారా! ఈ సంవత్సరం ప్రతినెల వివాహము కొరకు సిద్ధపడే క్రైస్తవ యవ్వనస్థులు చెయ్యవలసినవి మరియు చేయకూడనివాటిని గురించి పలు విషయములు ధ్యానించాము. ఆ సలహాలంతా మీకు ఖచ్చితంగా ఉపయోగకరంగా ఉండును అని నేను విశ్వసించుచున్నాను. ఇప్పుడు కూడ ఈ శీర్షిక యొక్క చివరి భాగములో వచ్చియున్నాము.

సరే, ఒక పెండ్లికుమారునికి, పెండ్లికుమార్తెకి నిశ్చితార్థమయినది అని తలంచుకొనండి. ఆ పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె మాట్లాడుటకు ప్రారంభించెదరు. చూడండి! ఒక గంట సేపు... రెండు గంటల సేపు... లేదా... లేదు, చాలా గంటలసేపు అయినను చాలు మనస్సు ఒప్పుకోనే ఒప్పుకోదు. పలు సంవత్సరములు మాట్లాడవలసినదానిని కొద్ది రోజులలో మాట్లాడెదరు. మాట్లాడుట తప్పు అని చెప్పలేదు, జ్ఞానముగా మాట్లాడవలసినదానిని మాత్రం తక్కువ సమయములో మాట్లాడి ఆపివేయవలెను. హద్దు దాటితే అమృతము విషం అంటారు. అదేవిధముగా కొందరు అనవసరమైన పాత పాప జీవితమును వంటి పాపములను అన్నింటిని మాట్లాడుట వలన కొన్ని నిశ్చయించబడిన వివాహములు ఆటంకపరచబడుచున్నది. అదేవిధముగా కాకుండా, దేవుని యొక్క పిల్లలు జ్ఞానముగా నడుచుకొనవలెనని సూచించబడుచున్నారు.

## విలాసాలు అవసరమేనా?



కొందరు యవ్వన సహోదరిలు, కొందరు స్నేహితుల సలహా చొప్పున, కొందరు ఐశ్వర్యవంతుల ఇంట్లో వివాహములో జరిగినట్లుగానే విలాసవంతముగా చెయ్యుటకు నేర్చుకొని దానినే తల్లిదండ్రువల వద్ద బలవంతముగా చేయమనెదరు. ఉదాహరణకు పత్రిక ముద్రణ తక్కువ ధరలోనే చెయ్యవచ్చును. అతి ఖరీదైన కాగితములోను ఎక్కువ ఖర్చుతోను చేయవచ్చును. ఖరీదైన పత్రిక అనేదానివలన ఎవ్వరు దానిని నిరంతరముగా ఉంచుకొనబోవుటలేదు. కాబట్టి వివాహమును గురించి సమాచారములను మాత్రము అందించుటకు, దానికి తగినట్లుగా ఖర్చుచేసి పత్రికను

ముద్రించినట్లయితే మంచిది. ప్రతి ఖర్చును చేయుటకు ముందు ఇది ఖచ్చితముగా అవసరమా? ఇది లేదంటే ఏమగును? ఇది దేవునికి ఇష్టమైనదా? వంటి ప్రశ్నలకు సమాధానము కనుగొన్న తరువాత చెయ్యవలెను.

లక్షలను కోట్లను మ్రింగిన అనేక వివాహములు ఆశీర్వాదము లేకుండా పోయినది కూడ చూస్తున్నాం. సాధారణముగా జరిగిన అనేక వివాహములు సంతతి సంతతిగా ఆశీర్వాదకరముగా ఉండుట కలదు. మీరు దైవకుమారుడైన యేసయ్య యొక్క పిల్లలు అనేదానిని గుర్తుంచుకొని చేసెదరుగాక.


## మొదటి ఆహ్వానము



మీ యొక్క ఆహ్వానము నిశ్చయించబడినది, ఇన్ని రోజులు జీవిత భాగస్వామి కొరకు మాత్రము ప్రార్థించిన మీరు, ఇప్పుడు మీ యొక్క వివాహము కొరకు మొదటగా యేసయ్యను 'ఆహ్వానించి' ప్రార్థించండి. కనాను ఊరిలో వివాహమునకు యేసయ్యా ఆయన యొక్క శిష్యులును ఆహ్వానించబడియున్నారు (యోహాను 2:2). అంగరంగ వైభవంగ జరిగిన వివాహములో ద్రాక్షరసము చాలలేదు. ద్రాక్షరసము వెంటవెంటనే తయారు చేసి ఇచ్చుటకు కుదరని పానీయము. తక్కువలో మూడు రోజులైనను పులిస్తేనే (fermentation) దానికి తగిన రుచి లభించును. యేసు ఆ వివాహమునకు ఆహ్వానించబడినందువలన, పాలుపంచుకొనినందువలన సమస్య ఏమిటని పలువురు తెలుసుకొనకముందే, నివృత్తి చేయబడినది.

## దేవునికి తెలియజెయ్యండి

వివాహము ఏర్పాటు చేయబడిన పరిస్థితి నుంచి వివాహ రోజువరకు, పత్రిక ముద్రించుట, ఎవరెవరిని ఆహ్వానించవలెను అనే నిర్ణయములో, అందరికి ఆహ్వానమందించి, వివాహ దుస్తులు ఇతర వస్తువులు కొనుట, ఆహార ఏర్పాట్లు వంటి అన్ని విషయములను కుటుంబముతో ప్రార్థించే చేయవలెను.



అయినను వివాహ రోజు దగ్గరయ్యే కొలది కొందరికి కొన్ని విషయములను గురించి ఒక రకమైన కలత ఉంటూనే ఉంటుంది. 'డబ్బు అవసరతలను నా తల్లిదండ్రులు ఎలా భరిస్తారు, లేదంటే కొన్ని ముఖ్యమైన బంధువులను వివాహమునకు ఆహ్వానించినను సమస్య ఆహ్వానించకపోయినను సమస్య వారి ద్వారా ఏదో ఒక వివాదమో, ప్రశాంతతకు భంగం కలిగించే సమస్య ఏర్పడకూడదే', ఇంకా కొందరికి వివాహములో సిద్ధము చేసిన అందరికి సరిపడే విధముగా ఉండాలే అనే చింత, ఇంకా ప్రకృతి పరిస్థితి, కుటుంబములో వయసైనవారియొక్క ఉండుటకు వారు ఆరోగ్యము వంటి మీయొక్క చింతలు ఏదైనను దానిని దేవునికి తెలియజెయ్యండి. ఏ మనిషియొద్దను చెప్పి ఏడ్చుకొనకుండా, అన్నింటిని ఒక నోటులో లేదా ప్రార్థన పట్టికలో వ్రాసి ప్రతిరోజు శ్రద్ధగా ప్రార్థించండి. సాధ్యమైతే ఒక రోజైనను పరిశుద్ధ ఉపవాస ప్రార్థనను నియమించి ప్రార్థించి చూడండి. ఇంకా ఏమి? మీరు వెదకి చూసినను మీ వివాహములో ఒక లోపము కూడ ఎవ్వరి ద్వారాను చూడలేరు. ఖచ్చితంగా "ప్రభువు మీకొరకు సమస్తము చేసి ముగించును!"

('నిసుయిన్ బెరిత్' ముగింపు తరువాత శీర్షికలో ప్రారంభమగును).

భావాలు

# ద్వేషము



## Hatred

గడచిన 8 నెలలుగా భయం, ఒంటరితనం, కోపము, మానసిక ఒత్తిడి వంటి వ్యతిరేకమైన భావాలను గురించి, వాటిని ఎలా నియంత్రించవలెనన్నదానిని గురించి, ప్రతినెల భావాలు అనే భాగమ ద్వారా వరుసగా చదువుచున్నాము. ఈ నెల ఈ శీర్షిక ద్వార ముగింపు శీర్షికగా ద్వేషము అనే శీర్షికను చూడబోవుచున్నాము.

ద్వేషము (Hatred) అనేది మిక్కిలి లోతైన సంకల్పం లేకపోవడం కారణముగా మానసీక రీతిగా కలిగే ఒక భావము అవుతుంది. ఇది సాధారణముగా స్నేహితులు, వస్తువులు లేదా తలంపుల మీద కలుగుతుంది. సాధారణముగా ద్వేషముతో ఉండేవారి వద్ద ప్రార్థన, మానసిక ఒత్తిడి, మొహములో అసహనం కనబడుతుంది. మన యొక్క ప్రతిరోజు జీవితములో ద్వేషమును తప్పించుటకు వీలులేని ఒక భావముగా ఉన్నది.

ఒక వ్యక్తిమీద ద్వేషము, ఒక పనిమీద ద్వేషము లేదా ఒక వస్తువుమీద ద్వేషము అని ఇలా చాలా ద్వేషములు నిండిన సంఘటనలు మీరుకూడ ఎదుర్కొనియుండవచ్చును!

### ఉదాహరణకు,



Traffic Signal-లో వేచియుండుటవలన కలిగే ద్వేషము



Sunday సెలవుకు తరువాత Monday ఉద్యోగమునకు వెళ్ళుటలో ద్వేషము.



అమ్మగారి వంటకు కాకరకాయ చేసినట్లయితే ఆ ఆహారము మీద కలిగే ద్వేషము.



Maths పాఠము చదవలేకుండా దాని మీద కలిగే ద్వేషము.

ఇలా పలు ద్వేషములను మనము ప్రతిరోజు ఎదుర్కొనుచున్నాము. కాని ఇటువంటి ద్వేషము వ్యక్తిగతంగా ఒక మనిషిమీద కలిగినట్లయితే, ఇంకా అది సరైన పద్ధతిలో నిర్వహించబడలేదు. ఏలయనగా అదే ఈర్ష్యగా మారి ఒకరి జీవితమును అణగద్రొక్కే తత్త్వము కలుగును. దీనిని సక్రమముగా నిర్వహించడము గురించి ఈ భాగములో చూద్దాం రండి!

## లేఖనములో ద్వేషముచేత ఏర్పడిన దుష్ఫలితములు

ఇశ్రాయేలు మొదటి రాజుగా ఎన్నుకొనబడిన సౌలు అనే వ్యక్తిని గురించి మీరు ఎరిగియుండెదరు. సౌలు దావీదును సైన్యములో నాయకునిగా నియమించారు. కాని గొల్యాతు అనే రాక్షసుడిని దావీదు జయించాడు. స్త్రీలు ఆయనను గురించి ప్రసంసించినందు నిమిత్తము, దావీదు మీద ఈర్ష్య కోపము కలుగజేసుకొని అతనిని ససులు హత్య చేయుటకు ప్రయత్నించెను. ఇదే ఈ ఈర్ష్య యొక్క ఫలితము. సాధారణముగా ఒక ద్వేషము యొక్క ఫలితమే, అభిషేకము చేయబడిన



ఒకరినే హంతకునిగా మార్చుటకు ప్రోత్సహించే తత్త్వము కలిగినది. కాబట్టి ఈ భావాన్ని సరైన పద్ధతిలో నిర్వహించుట మిక్కిలి ఆవశ్యకము.

## ద్వేషమును జయించుట ఎలా?




- మొదటగా క్షమించే హృదయము అవసరము. మీకు ద్వేషమును కలిగించే ఆ వ్యక్తి ఎవరైనను ఆయనను మనస్పూర్తిగా క్షమించండి.

- మీరు ద్వేషించిన ఆ వ్యక్తిని అర్థం చేసుకొనుటకు నిజాయితిగా ప్రయత్నించండి.



## ద్వేషమును జయించుటకు కొన్ని దేవుని వాక్యములు

- “నీ హృదయములో నీ సహోదరుని మీద పగపట్టకూడదు, నీ పొరుగువాని పాపము నీ మీదికి రాకుండునట్లు నీవు తప్పక వానిని గద్దింపవలెను. కీడుకు ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజల మీద కోపముంచుకొనక నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను; నేను యెహోవాను.” (లేవీకాండము 19:17-18).

- “వినుచున్న మీతో నేను చెప్పునదేమనగా మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును ద్వేషించువారికి మేలు చేయుడి.” (లూకా 6:27).

**ప్రియమైన యవ్వనస్థులారా!**

ఇటువంటి వ్యతిరేకమైన కొన్ని భావాలను అప్పుడప్పుడు మనము నియంత్రించనట్లయితే, దాని దుష్ఫలితములు మన జీవితములో పెద్ద బాధింపును కలిగించును. కాబట్టి ఇటువంటి భావాలను నియంత్రించుటకు ప్రతిరోజు దేవునితో సంబంధము మరియు ప్రార్థించే స్నేహితులతోకూడ ఐక్యత వంటి విషయములో మిమ్మల్ని మీరే పాల్గొనజేసుకొనుటకు తీర్మానించునప్పుడు, ద్వేషమును మార్చి మీరు కూడ ఫలమిచ్చే జీవితమును జీవించుటకు దేవుడు బలమునను గ్రహించును!

# వార్తలు !

## ఆసియాలో ఉద్యోగమునుంచి ఉద్యోగస్తులను పంపివేసిన సాంసంగ్: 10-లో ఒకరు ఉద్యోగమును కోల్పోయే అవకాశము!

ఆసియా ప్రాంతములో తమ సంస్థ ఉద్యోగస్థులను పంపివేసేందుకు సాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రణాళికసిద్ధముచేసియున్నదని సమాచారము బయటికి వచ్చియున్నది. ఇందువలన 10-లో ఒక ఉద్యోగి ఉద్యోగమును కోల్పోయే పరిస్థితి నెలకొనును అనే సమాచారము బయటికి వచ్చియున్నది.

దక్షిణ కొరియా సంస్థయైన సాంసంగ్ ప్రపంచమంతటా పలు ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి మరియు వ్యాపారము చేయుచున్నది. ప్రత్యేకముగా స్మార్ట్ ఫోన్, టి.వి, ఫ్రిజ్, ఏ.సీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయుచున్నది. ప్రపంచం మొత్తం పలు దేశాలలో దీనీ ఉత్పత్తి కర్మాగారాలు కలవు. ఇండియాలో తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాలలో ఈ సంస్థకు ఉత్పత్తి కేంద్రము కలదు. ఈ పరిస్థితిలోనే ఆసియాలో సాంసంగ్ సంస్థ షేర్ మార్కెట్ ప్రభావితమయ్యిన ప్రాంతములలో గల ఉద్యోగస్తులను ఉద్యోగమునుంచి పంపివేయుటకు సాంసంగ్ నిర్ణయించియున్నది.

ఆగ్నేయ ఆసియా, ఆస్ట్రేలియా మరియు న్యూజీలాండ్ లో జాబ్ కట్ చర్యలను చేయబోవుచున్నట్లు సాంసంగ్ సంస్థ వార్త సంబంధికులు అంతర్జాతీయ మాధ్యమములతో తెలియజేసియున్నారు. ఇది తమ సంస్థాగత పనితనమును హెచ్చించే ఉద్దేశముతో తీసుకొనబడియున్న నిర్ణయము. ఇంకా, ఉద్యోగులు సోపానక్రమమును సరిచేయుట సాధారణ ప్రక్రియలో ఒకటి, ఇదే ఉద్యోగస్థులను పనినుంచి పంపివేయవలెనన్న టార్గెట్ అంతా లేదు అని సాంసంగ్ తరపున తెలియజేయబడియున్నది.

సాంసంగ్ సంస్థలో మొత్తముగా 2.67 లక్షలమంది ఉద్యోగస్తులు పనిలో ఉన్నారు. ఇందులో సగాన్నికన్నా ఎక్కువగా విదేశాలలో ఉద్యోగములో గలవారు సుమారు 10 శాతం మంది ఉద్యోగనిర్మూలన చర్యకు గురికావచ్చు అని బ్లూమ్‌బెర్గ్ తెలియజేసియున్నది. మెరిక్క జిప్ ఉత్పత్తి సంస్థయైన ఇంటెల్, గడచిన ఆగష్టు నెల తమ ఉద్యోగస్థులలో 15 శాతం మందిని ఉద్యోగనిర్మూలన చేయనున్నట్లు తెలియజేసినది. దీని తరువాతనే సాంసంగ్ కూడ ఈ నిర్ణయమును తీసుకొనియున్నది గమనించతగినది.

**-04 అక్టోబరు 2024, హిందూ తమిళ్ దిశయ్.**

## ఇండియా వాటా మార్కెట్టులో పెట్టుబడిదారులకు తీవ్రక్షీణత ఒకే రోజులో రూ.9.78 లక్షల కోట్లు నష్టం!



ఇండియా షేర్ మార్కెట్టులో నిన్న భారీ నష్టం కలిగినది. ఒకే రోజులో రూ.9.78 లక్షలకోట్లు నష్టము కలిగినందువలన పెట్టుబడిదారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆగ్నేయ దేశములలో తీవ్రమైన యుద్ధ ఆందోళనవంటి కారణములచేత ఇండియా షేర్ మార్కెట్టుకు భారీ నష్టమును కలిగించినది. ముందురోజు వర్తకములో ముంబై షేర్ మార్కెట్ గుర్తైన సెన్సెక్స్ 84,266 పాయింట్లతో ముగిసినది. ఈ పరిస్థితిలో, నిన్న వర్తకం ప్రారంభమయినప్పుడే 83.002 పాయింట్లలో నష్టాలతో ప్రారంభమయినది. ఎక్కువ మొత్తములో 82,434 పాయింట్ల వరకు పతనమయింది. రోజు మొత్తము పతనముతోనే కొనసాగింది.

వర్తకము ముగింపులో ముందు రోజుకన్నా 2.1 శాతం, అనగా 1,769 పాయింట్లు దిగజారి 82,497 పాయింట్లయినది. ఇదే విధముగా, జాతీయ షేర్ మార్కెట్ గుర్తైన నిఫ్టీ 547 పాయింట్లు దిగజారి 25,250 పాయింట్లలో ముగిసింది. ఈ భారీ కూలిపోవడం వలన ముంబై షేర్ మార్కెట్టులో రూ.4,74,86,464 కోట్లుగా ఉండిన షేర్ల విలువ, రూ.9,78,778 కోట్లు దిగజారి రూ.4,65,07,685 కోట్లయినది. ఈ విధంగా, గడచిన సెప్టెంబరు 30 తేదీన షేర్ల విలువ రూ.3,57,885 కోట్లు పతనమయింది. అనగా 3 రోజులలో షేర్ల విలువ రూ.13,36,664 కోట్లు పతనమయ్యింది. తూర్పు మధ్యదేశములలో ప్రబలంగా ఉండే యుద్ధ ఆందోళన ఒక వైపు ఉండగా, చైనాలో పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన తగ్గింపుదరలు అందించుటవలన, ఇండియాకు రావలసిన విదేశీ షేర్లు పెట్టుబడులు చైనాకు మరలియున్నట్లుగా నిపుణులు వ్యాఖ్యానించియున్నారు.

**-04 అక్టోబరు 2024, దినగరణ్.**




# మానసిక సంకల్పం



ప్రియమైన యవ్వనసాధకులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు. విజయము అనేది సులభమైన పద్ధతిలో లభించే ఫలము కాదు. విజయఫలమును పొందుకొనాలంటె అనేకులు క్రయధనమును మన మానసికంగా శారీరకంగానూ చెల్లించవలెను. అలా పోరాడుతూ వెళ్లేవారు మాత్రమే దానిని పొందుకొనుటకు అవుతుంది. అలా మానసికంగా పోరాడి విజయమును పొందుకొనిన విజయునియొక్క జీవిత ప్రయాణము మీ ముందు...

ఉత్తరప్రదేశము రాష్ట్రమును పూర్వీకులుగా ఉండిన రాధికా గుప్తా 1983వ సంవత్సరము పాకిస్తానులో జన్మించారు. ప్రసవ సమయములో నర్సులు ఒకరియొక్క అశ్రద్ధ చేత, వీరికి మెడ లోపము ఏర్పడి చివరికి వంగిన మెడకలిగెను. ఇది మాత్రమే కాకుండా రాధికా ప్రత్యామ్నాయ కన్ను లోపము కూడ ఉండినది. ఈ కారణముచేత చిన్న వయస్సు నుంచే పలు వెకిరింత, ఎగతాళులకు గురయ్యారు. వీరి యొక్క తండ్రిగారు ఇండియా విదేశాంగ సేవలో ఉద్యోగము చేయుచున్నారు నాలుగు ఖండములలో, పలు దేశములలో నివసించుటకును, రకరకాలైన పాఠశాలలో చదివినందువలన వ్యత్యాసమైన పరిస్థితులకు తగినవిధముగా తనను మార్చుకొనుట తనకు పెద్ద సవాళ్ళుగా ఉండినది. పాఠశాల ప్రాయములో కఠినముగా శ్రమించి ముందుకువెళ్లి, సాంకేతికత మరియు న్యాయము ఆర్థికము రెండింటిలో ఎక్కువగ ప్రవృత్తి కలిగియుండినందువలన పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయములో Computer Science Engineering మరియు గణితము చదివారు. ప్రసిద్ధిగాంచిన Wharton పాఠశాలలో ఆర్థికశాస్త్రములో పట్టా పుచ్చుకొని, ఉద్యోగమునకు వెళ్ళుటకు తనను తయారుచేసుకొనినది.

కాని వీరి యొక్క శారీరక లోపము వలన 7 సార్లు ఇంటర్వ్యూలలో నిరాకరించబడ్డారు. ఇందువలన మిక్కిలి మానసిక వత్తిడికి గురిఅయ్యి 'ఆత్మహత్య చేసుకొను స్థాయికి త్రోసివేయబడ్డారు. ఈ పరిస్థితిలో తన యొక్క స్నేహితురాలు ఒకరి సహాయముతో మానసిక చికిత్సను పొందుకొని, ఆత్మహత్య తలంపును అధికమించి 'వెకిరింతలు, ఎగతాళి చేసినవారి ముందు జీవించి చూపించవలెను' అనే ధైర్యమును తనకు తోడుగా ఉంచుకొని పట్టువదలక ప్రయత్నించి, చివరికి Mckinesy అనే సంస్థలో ఉద్యోగములో చేరారు. తరువాత 2009వ సంవత్సరము తన భర్తతో కలిసి Forefront Capital Management అనే ఆస్తి నిర్వహణ సంస్థను ప్రారంభించారు. 2014వ సంవత్సరము ఎడల్వీస్ మ్యూట్యువల్ ఫండ్ (Edelweiss Mutual Fund) అనే సంస్థ వీరియొక్క Forefront Capital సంస్థ యొక్క అభివృద్ధిని చూసి దానిని కొనింది. ఇంకా రాధికా ఆ సంస్థ యొక్క ప్రధాన కేంద్రమయ్యారు. 2017వ సంవత్సరము, తన యొక్క 33వ వయస్సులో రాధిక Edelweiss మ్యూట్యువల్ ఫండ్ CEO అయ్యారు. 2023వ సంవత్సరములో సంస్థ యొక్క విలువను రూ.6,700 కోట్లనుంచి రూ.1,04,896 కోట్లుగా హెచ్చించారు. ఇంకా JP Morgan Mutugal Fund అనే పెద్ద సంస్థను కొనుటకు సహకరించారు. రాధిక యొక్క తెలివైన ఆలోచనలు మరియు నాయకత్వము కారణముగా, Edelweiss మ్యూట్యువల్ ఫండ్ మిక్కిలి ప్రసిద్ధి చెంది విజయవంతమైనది. రాధికా తన యొక్క జీవితమును పిండంగా పెట్టి "లిమిట్ లెస్" (Limitless) అనే పుస్తకమును వ్రాసియున్నారు.

**దీనిని చదువుచున్న రాబోయే సాధకులారా, రాధికా గుప్తా జీవితములో పలు సవాళ్లను ఎదుర్కొని విజయమును పొందుకొనుటకు అయినది. తన యొక్క శారీరక వైకల్యాన్ని తలంచి ప్రారంభములో చింతించినను పటని తగిన సమయములో ఎదుర్కొని విజయమును పొందుకొన్నారు. అదేవిధముగా ఏమి లోపములు మీ వద్ద ఉండినను దానినంతా పక్కన పెట్టి, మీ వద్ద ఏమి సామర్థ్యము ఉన్నది అని తెలుసుకొని, ఆటంకములను దాటుకొని విజయమును చూడండి.**